ఉత్తమమైన రకము! తక్కువ!
నిప్పు పెట్టెలు
మంచి కమిషనుతో "స్టాండర్డు" మరియు "లా" బ్రాండు నిప్పుపెట్టెలు చౌక రేట్లలో దొరకును. కొలది ఏజెన్సీలు మాత్రమే ఖాళీగా వున్నవి. వివరములకు:
STANDARD MATCH INDUSTRIES LTD., MYSORE.

ఆంధ్రపత్రిక.

దూది, బంగారము, వెండి, మిరియాలు, షేర్లలో ఫార్వార్డు, రెడీ వ్యాపారము నందు తొడిపెట్టుబడితో పెద్దవ్యాపారముతో మంచి లాభములకు యీక్రింది వారితో సంప్రతించుడు.
రాంనారాయన్ పొద్దార్ & కో.
481, మింటు వీధి, మదరాసు. జి. టి.
(H. O, Ha nam St., Fort, Bombay)
Phone : 4227. Grams ; 'KERPALU'

The Andhra Patrika, Madras. } Regd No. 1118. Vol. 33 SATURDAY 2nd November 1946 No, 180 వెల ఒకఅణా { Founder: K.Nageswara Rao.

బీహార్ రాష్ట్రములో తీవ్ర అశాంతి

తూర్పుబెంగాలులో వైస్రాయిపర్యటన

విమానంలో బర్రోస్ వేవెలులప్రయాణం

ప్రయాణానికిపూర్వం రాష్ట్రఅధికార్లతో సంభాషణ

కలకత్తా, నవంబరు 1: వైస్రాయి లార్డ్ వేవెల్ తూర్పు బెంగాలులోని నవకాళీ, తిప్పేరా జిల్లాలలో పర్యటనం చేయడానికి ఈ ఉదయం విమానంలో ప్రయాణమై వెళ్లాడు. వైస్రాయివెంట బెంగాల్ గవర్నర్ సర్ ఫ్రెడరిక్ బర్రోస్ కూడా పర్యటనం చేస్తున్నాడు.

నిన్నమధ్యాహ్నం 2.30 గంటలకు (కలకత్తా కాలమానం) వైస్రాయి వేవెల్ విమానంలో ఇక్కడికిచేరాడు. బెంగాల్ గవర్నర్ సర్ ఫ్రెడరిక్ బర్రోస్, విమానదళాధిపతి కీన్ గారలు విమానాశ్రయానికి వెళ్లి రాజప్రతినిధిని సన్మానించారు.

తూర్పుబెంగాల్ దురంతాలనుగురించీ, కలకత్తా పరిస్థితినిగురించీ వైస్రాయి ఈ సాయంత్రం చాలామందితో సంప్రతించాడు.

1. ప్రధాని సురవర్దీ, 2. కిరణశంకర్ రాయ్ 3 పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్. జి. బెయిలర్, 4. రిలీఫ్ కమిషనర్ సర్ వాల్టర్ సిరిల్ 5 లెఫ్టినెంట్ జనరల్ బుచర్ 6 ప్రధాన కార్యదర్శి స్టీవెన్స్ 7. హోంశాఖ కార్యదర్శి పి. డి. మార్టిన్ గారలు వైస్రాయి లార్డ్ వేవెల్‌తో నేడు సంభాషించారు.

వైస్రాయి కలకత్తా నగరానికివచ్చిన కారణంచేత, తూర్పుబెంగాలుకు గాంధిజీ ప్రయాణం ఒకటి రెండు రోజులు వాయిదాపడినట్లు సోదేపూర్ ఆశ్రమంలో తెలుస్తున్నది.

మహాత్ముని పర్యటనానికి అవసరమైన ఏర్పాట్లన్నిటినీ బెంగాలు ప్రభుత్వంచేయవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకడు చెబుతున్నాడు. ప్రధాని సురవర్దీకూడా గాంధీతో పర్యటనం చేయవచ్చు.

"అంతర్జాతీయ అవిశ్వాసం పోవాలి"

ఆయుధ నిగ్రహం గూర్చి చర్చిలుగారి యుపన్యాసం

లండన, అక్టోబరు 31: మాజీ బ్రిటిష్ ప్రధానియైన విన్‌స్టన్ చర్చిలుగారికి బర్మింగుహాంనగర పౌరస్వాతంత్ర్యమును వారి గౌరవార్థంగా యిచ్చారు. ఈ సత్కార సందర్భంలో చర్చిలుగారు ఉపన్యసిస్తూ యిలా చెప్పారు.

ఆయా రాజ్యాలకు పరస్పరంగా అపనమ్మకములు అనుమానములు ఎక్కువగచున్నవి. ఈ అంతర్జాతీయ అవిశ్వాసం పోవాలి. అందుకు ఒక్కటే పరమౌషధక్రియ ఉన్నది. ఏరాజ్యాలు ఎంతెంత సైన్యబలమును ఆయుధబలమును చేకూర్చుకొనియున్నదో యితరరాజ్యాలవారికి మాయమర్మములేకుండా విశదపరచినట్లయితే యీ అపనమ్మకము పోతుంది. ఇందుకు అంతర్జాతీయ మహాసభ పూనుకోవాలి. అట్టి సైనిక సమాహములను తనిఖీచేయించుటకు తనిఖీ పరస్పరముగా జరుగవలెను.

మన కష్టాలు తొలగిపోయినవని భ్రమపడకూడదు. మనకు యితరదేశాలకు గల పరస్పర విద్వేషములు సమసిపోవునట్లుగా చెయుటకు తగిన సాధన ప్రక్రియలను మహరాజ్యాలవేత్తలు అవలంబించెదరని ఆశించుచున్నాను. ఆయారాజ్యాల ఆయుధబల పరిశీలనకు సంయుక్త రాజ్యమహాసభ పూనుకొనేయెడల అది చాలా పెద్ద ప్రయత్నమగుటే నా అభిప్రాయము. అందుకు మానవులందరూ తోడ్పడి కృషిచేయవలెను.

నెల్లూరులో కర్ఫ్యూ ఉత్తర్వు

నెల్లూరు, నవంబర్ 1: నెల్లూరు జిల్లాకలెక్టరు రావు సాహెబు బి. సి. రెడ్డిగారు నెల్లూరుపట్టణ మునిసిపల్ పరిహద్దులలో ఎవరూ కర్రలుగాని, కత్తులుగాని, తుపాకులుగాని తదితర ఆయుధాలుగాని పట్టుకొని తిరుగకూడదని క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144-వ సెక్షనుక్రింద ఉత్తర్వు అమలు పరిచారు. అక్టోబరు 31-వ తేదీ మొదలు వారంరోజులపాటు ఈ ఉత్తర్వు అమలులో వుంటుంది. రాత్రి 8 x॥ మొ॥ ఉ॥ 6 x॥ వరకూ వారంరోజులపాటు కర్ఫ్యూ ఉత్తర్వునుకూడా కలెక్టరుగారు అమలులో పెట్టారు. ఆ. ప్రె.

పాట్నాకు బ్రిటిష్ పటాలాల రాక

అరాచకమును అణచివేయాలని ప్రధాని హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబరు 31: (ఓరియంట్ ప్రెస్ వార్త) బీహారు రాష్ట్రములో చాప్రా, మాంఘీర్, భాగల్పూరు ప్రాంతాలలో 2000 మంది ముసల్మానులు హతులయిపోయినారు. పాట్నానగరమే సంక్షోభస్థితిలో ఉంది. ఈ వృత్తాంతము రాత్రి పాట్నానుంచి టెలిఫోనుద్వారా తెలిసింది. పాట్నా నగరములో దోపిళ్లు, ఇండ్లుతగులబెట్టడము సంక్షోభము చెలరేగింది. దుండగులు తుపాకులను ధారాళముగా ఉపయోగిస్తున్నారు. అనేకమంది హతులు అయినారు.

ముస్లిములనూ వారితోపాటు భయంకర ప్రదేశాలలో ఉన్న హిందువుల ప్రాణాలను కాపాడడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నవి.

ఈ సందర్భములో హుస్సేన్ ఇమాం చేసిన ప్రకటనను రాష్ట్రీయప్రభుత్వమువారు ఆపివేసినారు. అంతా అరాజకము అయిపోయింది. దుండగులు తుపాకులు మొదలయిన మారణాయుధాలతో తలపడి "నవకాళీకాబద్లా" నవకాళీ కసితీర్చుకొంటున్నాము అని నినాదాలు చేస్తున్నారు.

ఈ రోజున పండిత జవాహర్ లాల్ నెహ్రూ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ లియాకత్ ఆలీఖాన్ మౌలానా అబుల్‌కలాం ఆజాద్ పాట్నా వృత్తాంతాన్ని టెలిఫోనుద్వారా తెలుసుకోడానికి ప్రయత్నించినారు.



అవాంతరం ఎదుర్కోడానికి సన్నాహం

పాట్నా, అక్టోబరు 31: ఏ అవాంతరం ఏర్పడినప్పటికీ సిద్ధంగా వుండి చర్య జరపడానికిగాను బ్రిటిష్ పటాలాలు పాట్నానగరానికి వచ్చినవి.

పాట్నా నగరస్థితి

రాంచీ, అక్టోబరు 30: బీహారురాష్ట్రములో చాప్రాలో వచ్చిన వర్గవైమనస్య సంక్షోభము సంపూర్ణము అణగిపోయిందనే చెప్పవచ్చును. శరణుబిల్లాలో వచ్చిన వర్గవైమనస్యసంక్షోభమున్నూ చల్లారినట్లే కనబడుతున్నది. ఆయాప్రాంతాల గ్రామాలు అన్నిటికిన్నీ వెంటవెంటనే సాయుధ పోలీసుబలాన్ని పంపించినారు. శివన్ గోపాల్‌గంజ్ సబ్‌డివిజన్లు ఇంతవరకున్నూ ప్రశాంతముగానే ఉన్నవి.

బీహారు ప్రధానమంత్రిన్నీ, డాక్టరు సయ్యద్ మహమ్మద్‌నూ విమానములో చాప్రాపట్టణము వెళ్లి స్వయముగా చూచినారు. ఇంకా ఆయా సంక్షుభితగ్రామాలనుకూడా చూచినారు.

పాట్నానగరములో చాలా కలవరముగా ఉంది. అయితే అధికారులు సర్వసన్నద్ధులుగా ఉన్నారు.

భాగల్‌పూరులో సంక్షోభముఅయినట్లు

(2 వ పేజీ చూడుడు)

ప్రపంచమునకు రాట్నమే శరణ్యము

గాంధిజీతో న్యూయార్కు పోస్టు విలేఖరి ఇంటర్వ్యూ

న్యూయార్కు, అక్టోబరు 29. "ప్రపంచానికి రాట్నమే శరణ్యమనీ, ఆధునిక యంత్రాలవల్ల ఆర్థిక విముక్తి లభించదనీ, గాంధీజీ విశ్వాసం. ఆర్థిక స్వాతంత్ర్యము, సమత, శాంతి సాధించడానికి చేనూలే సాధనోపాయం" అని గాంధీజీ తనతో ప్రసంగక్రమంలో ముచ్చటించినట్లుగా న్యూయార్కు పోస్టు విలేఖరి ఢిల్లీనుంచి తన పత్రికకు వార్త పంపాడు.

రాట్నంమీద ఇప్పుడు ఎక్కువమందికి విశ్వాసం లేక పోయినప్పటికీ, ప్రపంచమంతా ముందు ముందు రాట్నాన్ని వరించితీరుతుందని నా నమ్మకం. అమెరికన్లు కూడా నూలు వడకాలనే నా అభిప్రాయం. నూలు వడకడం ముందు భారతదేశంలో బాగా ప్రచారమైతేనేగాని, అక్కడ ఆచరణసాధ్యంకాదు. పాశ్చాత్య దేశాలనుంచి భారతదేశంలోకి యంత్రాలు విరివిగా వచ్చిపడుతున్నై. భారతదేశం కూడా అమెరికా ఇంగ్లండు రష్యాల మాదిరిగా యంత్రమయం అయిపోయిందీ అంటే ప్రపంచాని కిక అధోగతి తప్పదు. భారతదేశము అహింసద్వారానూ, కుటీర పరిశ్రమల ద్వారానూ మానవుని గౌరవప్రతిష్ఠలను నిలబెట్టి ప్రపంచమందంతటా శాంతిని స్థాపించవలెనని భగవంతుని సంకల్పము. ఈ ఆదేశము నెరవేర్చనిదే భారతదేశము కృతకృత్యము కాజాలదు.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపై చర్చకు ఐక్యరాజ్యసమితి ఆమోదం

ఎజెండాలోని అంశాలకు ఒక్క ప్రతినిధికూడా ఆక్షేపణ తెలుపలేదు

తన వాదనను సమర్థిస్తూ మార్షల్ స్మట్స్ దీర్ఘప్రకటన పంచిపెట్టినట్లు సూచన



భారతప్రతినిధివర్గ నాయకురాలు విజయలక్ష్మిపండిట్

న్యూయార్కు, అక్టోబరు 31: ఐక్యజాతిసమితి సమావేశం ఎజెండాలోని కార్యక్రమాంశాలన్నిటినీ ఆమోదించింది. దక్షిణాఫ్రికాలో భారతీయుల కడగండ్లకు సంబంధించిన విషయంకూడా ఈ ఎజెండాలో చేరివున్నది.

ఈ ఎజెండాను ఆమోదించడానికి ఐక్యరాజ్య సమితికి పది సెకండ్లకంటే ఎక్కువసేపు పట్టలేదనీ, దక్షిణాఫ్రికా-భారతదేశాల సమస్యపై చెలరేగుతుందనుకున్న తీవ్రవివాదం ఆశ్చర్యకరంగా తప్పిపోయిందనీ రాయిటర్ విలేఖరి మైకేల్ ఫ్రై వ్రాస్తున్నాడు.

అధ్యక్షుడు డా॥ పాల్ హెన్రీస్పాక్ సభికులను ఇలా ప్రశ్నించాడు: ఈ ఎజెండాను ఆమోదించడానికి ఎవరికైనా ఏదైనా ఆక్షేపణవున్నదా?

ఎవరూ మాట్లాడలేదు. సభ్యులు ఆశ్చర్యంగా ఒకరివంక ఒకరు చూసుకున్నారు.

ఎజెండా సమస్యలాగానే మార్షల్ స్మట్స్ పెద్ద సవాల్ చేస్తూ దీర్ఘోపన్యాసం ఇస్తాడనుకున్నారు. కాని, అతనుకూడా మొదలుకుండా పూరుకున్నాడు. అంతమంది సభ్యులలోనూ ఒక్కరు కూడా ఒక్కమాట అనలేదు, ఒక్కరూ చేతినైనా ఎత్తలేదు. ఆవిధంగా కార్యక్రమ సంతతిని సభ్యులు అంగీకరించారు

ఐక్యజాతి సమితి ఎజెండాను ఆమోదించడం పనికిరాదనీ, దక్షిణాఫ్రికాలో వైనాలో అంతిమర్యాద విరమణకై అటు కమ్యూనిస్టుపార్టీకీ, ఇటు కుమింటాంగ్ పార్టీకి చెందనట్టి మూడవపక్షనాయకులు చేసిన ప్రయత్నాలన్నీ విఫలమైనవి.

(2 వ పేజీ చూడుడు)

డాన్యూబ్ సభ

డాన్యూబ్ సభకు హాజరు కావలసిందని ఐక్యరాజ్యసమితి పంపిన ఆహ్వానాలను రష్యా, చకస్లవేకియా, యుగోస్లావియాలు నిరాకరించినవి. అమెరికా, బ్రిటన్, గ్రీస్‌లు అంగీకరించినవని ఇతర డాన్యూబ్ రాజ్యాలు వొప్పుకుంటే తాను ఈసభకు హాజరవుతానని ఫ్రాన్స్ తెలిపింది.

మాలటాఫ్ ప్రతిపాదనలపై అమెరికాప్రతినిధి ప్రకటన

న్యూయార్కు, అక్టోబరు 31: ప్రపంచ శాంతిభద్రతలకు గ్యారంటీ కావలెనంటే, అన్నిరాజ్యాలవారు తమ ఆయుధబలమును నిగ్రహింపవలెనని రష్యా విదేశాంగమంత్రియైన మోలటోవుగారు అమెరికాలోని న్యూయార్కునగరమందు జరుగుచున్న సంయుక్తరాజ్య మహాసభలో ఉపన్యసిస్తు చెప్పిరి.

ఈ సలహాను ఆమోదిస్తూ అమెరికా సంయుక్తరాష్ట్రాల ప్రతినిధి సెనెటరు వాలెస్ ఆస్టిన్‌గారు ఇలా అన్నారు:

మొదటి ప్రపంచ సంగ్రామానంతరము కూడా ఆయుధవిసర్జనమునుగూర్చి సభలు జరుపబడెను. ఆయుధనిర్మాణం మితిమించి చేయరాదని తీర్మానింపబడెను. ఈఆయుధ నిగ్రహమును ఒకపక్షమువారే అనుసరించారు. రెండోపక్షమువారు (జర్మనీమొదలైన అక్షరాజ్యాలు) అనుసరింపలేదు. అది యొక పెద్ద ప్రమాదమయ్యెను. ఈ తప్పునే మనము తిరిగి చేయకుండుముగాక.

ఏరాజ్యము ఎంతెంతసైన్యమును సిద్ధపరచుచున్నదో ఏరాజ్యము యెంతెంత ఆయుధబలమును సమకూర్చుచున్నదో ముందుగా పరిశీలించవలెను. అట్టితనిఖీ చేయుటకు ఏర్పాట్లు చేయవలెను. తనిఖీదారులకు తెలియనివ్వకుండా ఏ రాజ్యమువారైనను తమ సైనిక ఆయుధసామగ్రిని మరుసుపరచవచ్చును. అట్టి దాపరికములేకుండా తనిఖీ చేయనీయవలెను. ఏ రాజ్యాలవారు తమ ఆయుధ సైనికబలమును యావత్తు తనిఖీదారులకు చూపించి వెల్లడిచేసినకొనదరో అట్టిరాజ్యాలకు యిట్టి సైనికతంత్రప్రకటనల్ల ప్రమాదము సంభవింపకుండా కట్టుదిట్టములు చేయవలెను.

అమెరికా ఇంగ్లాండులయెటలను ఇతర రాజ్యాలయెడలను రష్యా అపనమ్మకముతోను అనుమానముతోను వ్యవహరించుచున్నది.

అటం బాంబులను కూడా తయారు చేయుట కూడదని ఆటం బాంబులను తయారుచేయడం నిలిపివేయవలెననియు మోలటోవ్ గారు అన్నారు. ఆ విషయమునుకూడా మనము శ్రద్ధగా యోచించవలసియున్నది. ఈ సిద్ధాంతములను అమెరికా ప్రెసిడెంటు ట్రూమానున్ను అమెరికా విదేశాంగకార్యదర్శి బిర్నెస్‌గారున్ను ఆమోదించిరి. స్వదేశంలోగాని, యితర దేశాలలోగాని అమెరికావారిసేనలు ఎంతెంత ఉన్నదో ఆలెక్క వివరములను

(2 వ పేజీ చూడుడు)

అన్నిచోట్లకూ వెళ్లి స్వయంగా చూడవలెనని గాంధిజీ పట్టుదల

కలకత్తా, నవంబర్ 1: గాంధీజీ నిన్నటినుంచీ దగ్గుతో, జలుబుతో బాధపడుతున్నాడు. డా॥ బి. సి. రాయ్‌గారు ఈ ఉదయం సోదేపూర్ ఆశ్రమానికి వెళ్లి మహాత్ముని పరీక్షచేశారు.

"దగ్గు ఇంకా తగ్గలేదు. మహాత్ముడు నీరసంగావున్నాడు," అని డా॥ రాయ్‌గారు ఆశ్రమంనుంచి వెలుపలికి వచ్చిన తర్వాత అన్నారు.

శరత్ చంద్రబోస్, పి. డి. హిమత్ సింగ్, డా॥ రామమనోహర్ లోహియా గారలు ఈ ఉదయం గాంధిజీని దర్శించి మాట్లాడారు.

మహాత్ముడు తూర్పు బెంగాల్ పర్యటనను ఎప్పుడు ప్రారంభించేదీ స్పష్టంగా తెలియడంలేదు. నవఖాళీ జిల్లాలో ఆరు రోజులపాటు, తిప్పేరాజిల్లాలోని చాంద్‌పూర్ సబ్‌డివిజన్‌లో మూడు రోజుల పాటు గాంధిజీచేత పర్యటన చేయించడానికి స్థానిక నాయకులు తగిన ఏర్పాట్లు చేసినట్లు చాంద్ పూర్ నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

గాంధిజీ చౌమోహినీ, భిల్వారా, బార్గోవిందపూర్, దాసిఘుయా, పంచగవాన్, నందిగ్రామ్, కర్పారా, లాంచార్ దాలాబజార్, రాయపుర, రామ్‌గంజ్ పట్టణాలలో పర్యటనం చేయవచ్చునని నవఖాళీ వర్తమానం తెలుపుతున్నది.

పైపారా, కరైతాళీ, హైమచార్, బాజిత్పూర్, హరిజన పట్టణాలను కూడా గాంధీ చూడవచ్చు.

సురవర్దీకి గాంధిజీ ప్రశ్న

గాంధిజీ తూర్పు బెంగాల్ పర్యటన నవంబరు 2-వ తేదీ శనివారంనాడు ప్రారంభం కావచ్చునని 'హిందూ' పత్రిక కలకత్తా విలేఖరి వ్రాస్తున్నాడు. ప్రయా

(2-వ పేజీ చూడుడు)

బొంబాయి సంక్షోభము ముదిరింది

పోలీసు అధికారులకు గాయాలు

తొంభైఆరు పర్యాయములు కాల్పులు

బొంబాయి, అక్టోబరు 31: నలువారం అర్ధరాత్రికి తెలిసిన వృత్తాంతము. నగరములో ఆ యా ప్రాంతాలలో కత్తులతో పొడిచినందువల్ల తొమ్మిదిమందికి గాయాలుఅయినవి ఒకరు చచ్చిపోయినారు.

సాయంత్రము రెండు పర్యాయములు ద్రావకము కొట్టివట్లు తెలిసింది. పయిదోనిలో లారీలో పోతున్నవారు వీధిలో దుకాణములో ఉన్నవారిమీదికి ద్రావకము సీసా విసరినాడు. అందువల్ల దారిన పోతున్న ఒకరిఒళ్లు కాలిపోయింది. లారీలో పోతున్న ఎనిమిదిమందిని అరెస్టుచేసినారు. మరొక ప్రదేశములో కారులో పోతున్నవారిమీద ద్రావకము బుడ్డి విసిరినారు. ఆ కారులోఉన్న ఏడుగురిలో ముగ్గురిఒళ్లు కాలి గాయాలు అయినవి. సాయంత్రం మహర్‌బారి ప్రాంతములో ఒకరిని కర్రలతో దుండగులు కొడుతూ ఉండగా పోలీసులు తుపాకులు పేల్చినారు. ఒకరికి తుపాకిగుండు తగిలిన

(2 వ పేజీ చూడుడు)

తిరిగి చిఫ్లియే ఆస్ట్రేలియా ప్రధాని

కాన్బెరా, అక్టోబర్ 31: ఫెడరల్ పార్లమెంటరీ పార్టీవారు ఈరోజున సమావేశమై జోసెఫ్ బి. చిఫ్లీనే తిరిగి నాయకునిగా ఎన్నుకున్నారు. డాక్టర్ ఇవాట్ పార్టీ ఉపనాయకుడుగా ఎన్నుకోబడినాడు. ఫెడరల్ పార్లమెంటరీ పార్టీయే అధికసంఖ్యాక పక్షం కనుక చిఫ్లీయే తిరిగి ప్రధాని అయినాడు.

కృష్ణమీనన్ మోలటాఫ్ సంభాషణ

న్యూయార్కు, అక్టో 31: పండిట్ నెహ్రూ ప్రత్యేక ప్రతినిధి కృష్ణమీనన్ గారు సోవియెట్ విదేశమంత్రి మోలటాఫ్‌తో ఈరోజు 45 నిమిషాలసేపు సంభాషించారు. వీరి సంభాషణ లాంగ్ దీవిలోని సోవియెట్ భవనంలో జరిగింది.

మోలటాఫ్ ప్రత్యేకాహ్వానాన్ని పంపినమీదట కృష్ణమీనన్ గారు ఐక్యరాజ్యసమితి సభాస్థలినుంచి కారులో సోవియెట్ ప్రతినిధుల నివాసానికి వెళ్లారు. కృష్ణమీనన్‌గారిని రష్యన్ ప్రతినిధులు రష్యన్ భవనంలో నాల్గువైపులా తిప్పి చూపించారు.

డిసెంబరు నెలలో తాను తలపెట్టిన మాస్కో ప్రయాణాన్ని గురించి మీనన్ గారు మోలటాఫ్‌తో ముచ్చటించారు.

ప్రకటన

పార్వతీపురంలో మా ఆంధ్ర దినపత్రిక, సచిత్ర వార, భారతి మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ కందాల నరశింహంగారిని శ్రీ పి. వి. రామమూర్తి పంతులుగారి స్థానే మా న్యూస్ ఏజెంటుగా 1 వ అక్టోబరు 46 నుండి నియమించినాము.

మేనేజరు.

గంటల పంచాంగం

వ్యయ సం॥ కార్తిక శు॥ అష్టమి 1946 నవం॥ నవం 2 శనివారము

శ॥ అష్టమి రా 10-51 శ్ర రా 12-17 వర్జ్యం లె 4-29 ల.

శు॥ నవమి నవం 3 ఆదివారము ఆ॥ నవమి రా 11-38 ధ రా 1-35 శేష వర్జ్యం 6-11 సు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ కార్తిక శు॥ అష్టమి శనివారము

ఆర్థికశాస్త్రవేత్త నివేదిక

ఈ రాష్ట్రములోని వ్యవసాయదారుల ఋణభారము మొదలగు సమస్యల విచారించి వాటి పరిష్కారమునకు సూచనలను చేయవలసిందిగ 1944 డిసెంబరులో మద్రాసు ప్రభుత్వము డాక్టర్ బి. వి. నారాయణస్వామినాయుడుగారిని కోరియుండెను. ఒక సంవత్సరముపైగ వీరు రాజధానియందలి వివిధప్రాంతముల పర్యటించి, విషయముల సేకరించి సమగ్రమైన నివేదికను తయారు చేసిరి. నారాయణస్వామి నాయుడుగారు ఒక్క ఋణసమస్యనేగాక, వ్యవసాయదారులకు సంబంధించిన అన్ని సమస్యలను విచారించి, వాటి పరిష్కారమునకు ఆచరణయోగ్యమైనట్టియు, ప్రయోజనకరమైనట్టియు సూచనలను చేసిరి. రైతు, ఋణగ్రస్తుడగుటకు ఇప్పటి భూమి అమరకపు, భూమిశిస్తు విధానములు కొంతవరకు కారణమైనట్లు వీరి నివేదిక సూచించుచున్నది. ఇందుకు సంబంధించిన సమస్యల పరిష్కారమునకు వీరు సూచించిన పద్ధతులు అన్ని పక్షములకు న్యాయము చేకూర్చగలవనుటలో సందేహము లేదు. రెండుమాసముల క్రితము రాష్ట్రప్రభుత్వమువారు భూమి అమరకపుచట్టాన సంస్కరణ నిమిత్తమొక ప్రత్యేక ఉద్యోగిని నియమించిరి. ఆయన ఒక ప్రశ్నావళిని తయారు చేసెను. పట్టాదారులకూ కవులుదారులకూ ఉండవలసిన సంబంధముల విచారణే ఈ ఉద్యోగి ఉద్దేశమై ఉన్నట్లు ఈ ప్రశ్నావళి స్పష్టము చేయుచున్నది. ప్రభుత్వము వారు ఈ విషయమై చూపవలసిన సంతశ్రద్ధ చూపలేదు. ఒక ప్రత్యేక ప్రణాళికతో సంఘమును ఏర్పాటు చేసి, బిల్లు ముసాయిదాను తయారు చేయించి ఆ బిల్లుపై ప్రజాభిప్రాయమును తెలుసుకొని, అందులకనుగుణముగ సవరణలు చేసి శాసనము చేసిన అనవసరమగు ఈ కాలహరణమున కవ కాశ ముండజేసినారు. ఈ సమస్యపై డాక్టర్ నారాయణస్వామి నాయుడుగారు చేసిన సూచనలు గమనింపతగియున్నవి. ముందుగ గిట్టుబాటు కానట్టి కమతముల నిర్ణయించి, వాటికి భూమి శిస్తును మినహాయించవలెను. ఇందువలన భూమిశిస్తునుండి ఇవ్వదు వస్తున్న ఆదాయములో రెండు కోట్లు మాత్రము తగ్గునని నారాయణస్వామినాయుడుగారు అంచనా వేసిరి. ఈ సంస్కరణమును ప్రభుత్వమువారు వెంటనే అనుసరించుటకు అమలుజరుపుటకు ఎట్టి అభ్యంతరమును ఉండరాదు.

ఆ తరువాత కవులుదారులకు, పట్టాదారులకు ఉండదగు సంబంధముల వివరించుచు భూమి నికవులు కివ్వడము నిరుపయోగమైన పద్ధతిగ చేయవలెనని సూచించిరి. అసలు భూమి పైహక్కు నేద్యము చేయువారికే ఉండవలెను. కాని వ్యవసాయమును కూడ ఒక పరిశ్రమగ పరిగణించిన ఈ ఏర్పాటును పూర్తిగ రద్దుచేయవలసిన అవసరము లేకపోవచ్చును. కవులుకిచ్చిన భూములపై అదనపుపన్ను విధింపవలెనను వీరి సూచనను నిర్నిబంధముగ అంగీకరించుట సాధ్యము కాకపోవచ్చును. కాని కవులు దారుకు పొలముపై వచ్చు నికరాదాయములో ఎక్కువభాగము సంక్రమింపవలెనను సూచన సమంజసముగనే యున్నది. అయితే వీరి సందర్భములో పట్టాదారునకు ఉండదగు గరిష్ఠ కమతము సంగతి ఏమియు చెప్పలేదు.

జమీందారీల విషయములో మాత్రము నారాయణస్వామి నాయుడుగారి సూచన సబబుగనున్నది. జమీందారీ విలువను నిర్ణయించి ఆ మొత్తమునకు ప్రభుత్వ ఋణపత్రముల నివ్వవచ్చునను వీరి ప్రతిపాదన కెవ్వరికిని ఎట్టి ఆక్షేపణయు ఉండనవసరములేదు. జమీందారీ విధానమును రద్దుచేయుటకు వెనువెంటనే రాష్ట్రప్రభుత్వమునకు ధనము కూడ అవసరము ఉండదు. ఉన్నప్పటికినీ, ఈ కార్యక్రమము రాష్ట్రప్రభుత్వములు తమయుద్ధానంతర కార్యక్రమములో చేర్చిన అప్పు ఇవ్వడము గురించి కేంద్రప్రభుత్వము విచారించునని మొన్న భారతశాసనసభలో ఫర్ ఖరేఖట్‌గారు ప్రకటించియుండిరి.

లోగడ మద్రాసు ప్రధాని జమీందారీ విధానము రద్దుచేయుటకు కొంతకాలము ఆగవలసియుండునని తెలిపిరి. కాని నారాయణస్వామినాయుడుగారు సూచించిన పద్ధతిని ఎక్కువ కాలహరణములేక జమీందారీ సమస్యను పరిష్కరింపవచ్చును.

ఇక ఋణసమస్య విషయమున వీరు చేసిన సిఫార్సులను రాష్ట్రప్రభుత్వము అంగీకరించి వాటికి స్వరూపమును కలిగించుటకు వెంటనే ప్రయత్నింపవలెను. అన్నింటినీ మించి నారాయణస్వామినాయుడుగారు సూచించిన ఆర్థికలెక్కలశాఖ నొకదానిని ఏర్పాటుచేయు విషయమును ప్రభుత్వమువారు వెంటనే ఆలోచించవలెను. లోగడ అనేక పర్యాయములు మేమీ శాఖ ఆవశ్యకతను తెలిపియుంటిమి. వ్యవసాయమునకు సంబంధించిన లెక్కలు సరిగ లేవు.

మొత్తముమీద నారాయణస్వామినాయుడుగారి నివేదిక రైతాంగసమస్యలకు సంబంధించి సంవత్సరకు సమగ్రముగను, ప్రయోజనకరముగను ఉన్నదని చెప్పవచ్చును. రాష్ట్రప్రభుత్వమువారు ఏలైనంతత్వరలో నివేదిక సూచనలను అమలుజరుపుటకు ప్రయత్నింతురని ఆశించుచున్నాము.

తాత్కాలిక భారత ప్రభుత్వ స్థాపనము

నెహ్రూకు ఆఫ్రికనుల అభినందన సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31: "భారతీయులతో కూడిన తాత్కాలిక భారత ప్రభుత్వ స్థాపనము ఆర్థిక, సాంఘిక, రాజకీయ స్వాతంత్ర్యమునకై భారతప్రజలు గావించుచున్న పోరాటములో అత్యంత ప్రముఖ్యసంఘటన" అని ఇప్పుడు లండనులోనున్న ఆఫ్రికనుల ప్రత్యేక రాయబార వర్గమువారు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారి కందజేసిన సందేశములో చెప్పుచున్నారు. పశ్చిమ ఆఫ్రికా యువజనసమితి ప్రతినిధి వాల్టెస్ జాన్సన్ ట్రాన్సువాలునందలి ఐరోపియేతర ట్రేడ్ యూనియన్ల కార్యకర్త ప్రతినిధి డెస్మాండ్ బకిల్, మరియొక పశ్చిమ ఆఫ్రికా జాతీయ సంఘ ప్రతినిధితో కూడిన ఈ రాయబారవర్గమువారు నెహ్రూగారికి ఈ క్రింది అభినందన సందేశమును పంపిరి:

"అస్వతంత్రప్రజలు జాతీయ విముక్తికిని, స్వయంనిర్ణయాధికారమునకును చిరకాలమునుండి గావించుచున్న తీవ్ర పోరాటములో తాత్కాలిక భారతప్రభుత్వ స్థాపనము నూతన శకప్రారంభ ఘట్టమై యున్నది. ప్రపంచమునందలి అన్నిదేశముల స్వాతంత్ర్యకాముకులు, ప్రముఖ్యముగా పరపీడనకు గురియగుచున్న బలహీన ప్రజలు యిందుకు అత్యంతము సంతసింపదగి యున్నది. భారతదేశమును స్వేచ్ఛతోను, సౌభాగ్యముతోను అలరారు దేశముగా చేయ భారతప్రజలు దృఢసంకల్పముతో గావించుచున్న పోరాటమును మేము, ఆఫ్రికనులము అత్యంత ఆతురతతో కనిపెట్టియుంటిమి. జాతీయ పోరాటములో భారతీయులు ప్రదర్శించిన ధైర్యోత్సాహములను మేమెంతయు మెచ్చుకొనుచున్నాము.

మా ఖండములో (తూర్పు ఆఫ్రికాలోను, ద. ఆఫ్రికా యూనియనులోను) మా భారత సోదరుల పోరాటము లక్షలాది ఐరోపియేతర జాతుల ప్రజల జీవిత ప్రమాణమును హెచ్చింప ఆఫ్రికా ప్రజలు గావించుచున్న పోరాటములో లీనమగుచున్నది. స్వాతంత్ర్యమునకై ప్రయత్నించుచున్న మాకు భారత ప్రభుత్వస్థాపనము ప్రాణోత్సాహము ఉత్సాహము కలుగజేయునని విశ్వసించుచున్నాము." అ. ప్రె.

బొంబాయి పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

గాయాలు అయినవి. భాయికళా ప్రాంతములో దుండగులు ఒక కట్టెల దుకాణానికి నిప్పుపెట్టడానికి ప్రయత్నము చేసినారు. డోంగ్రీ ప్రాంతములో ఒక దేవమందిరానికి నిప్పుపెట్టడానికి ప్రయత్నము జరిగింది.

భాయికళా రైలుస్టేషన్ నుంచి పోలీసు పహరాతో పశువులను సాయంత్రము తోలుకొని పోకూడ ఉండగా దుండగుల మూకలు రాళ్లూ ఇనుపచువ్వలు, తుపాకులు సాగినారు. పోలీసులమీద దాడికము సీసాలు గిరాటు వేసినారు. పోలీసులు 93 పర్యాయములు తుపాకులు పేల్చినారు. పోలీసువారు మిలటరివారిని పిలిపించవలసిన అవసరమున్నూ అయింది. మిలటరివారు 14 పర్యాయములు తుపాకులను పేల్చవలసి వచ్చింది. ఈ తుపాకుల కాల్పులవల్ల పదముగురికి గాయాలు అయినవి. ఈ కొట్లాటలో ఇద్దరు పోలీసు డిప్యూటి ఇన్‌స్పెక్టర్లకున్నూ, ఇద్దరు సబ్ యిన్‌స్పెక్టర్లకున్నూ ఒక పోలీసు హవల్దారుకున్నూ మరి ఒక సోల్జరుకున్నూ కొద్దిగా గాయాలు అయినవి. ఏమయినప్పటికినీ, పశువులను గమ్యస్థానానికి తోలుకొని పోవడానికి పోలీసులు సాయపడ్డారు. ఈ సందర్భములో ముప్ఫయి మందిని అరెస్టు చేసినారు.

అర్ధరాత్రికా బోతూ ఉండగా ఆఫ్రిపాద ప్రాంతములో ఒక పాలలంగడిలో బల్లలు మొదలయిన పరికరాలను లాగి వీధిలో పారజేసి దుండగులు అంగటికి నిప్పు ముట్టించినారు.

కిందటివారము బొంబాయిలో వివిధ ప్రాంతాలలో ఉన్న వివిధమతస్థుల దేవమందిరాలన్నూ దుండగులకు గురి అయినవి. అందుకోసము ఆయా మతస్థుల మందిరాలకు చక్కని కాపలా ఈ వారము ఏర్పాటుచేసినారు. ఇక ఆయా మందిరస్థానము ఉండదని అందరూ ఆశపడుతున్నారు.

కిరసనాయిలు ఖాళీడబ్బా (నాలుగు గాలన్లది) ఖరీదునపన్నెండణాలన్నరగుండి పదమూడణాలకు పెంచుమని ఇండియా ప్రభుత్వం ఒక ప్రకటనచేసింది.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య

(1 వ పేజీ తరువాయి)

భారతీయుల సమస్య కేవలం యూనియన్ ప్రభుత్వానికి చెందిన అంతరంగిక సమస్య అనీ తీవ్రంగా జాతిస్తూ దీర్ఘ ప్రకటన నొకదాన్ని మార్షల్ స్మట్స్ పత్రికా విలేఖరులకు, సమితి సభ్యులకు అందజేశాడు.

అమెరికన్ ప్రతినిధులు

అమెరికన్ ప్రతినిధులలో ఘటికులనదగినవారు విశ్వరాజ్య సమితి శాంతి ప్రణాళికకు ఏ విధంగా అన్వయం చెప్పడమా అని తర్జన భర్జన చేస్తున్నారు. దక్షిణాఫ్రికాలో భారతీయ సమస్యకు ఈ శాంతి ప్రణాళికకు ఎట్టి సంబంధం వున్నదని అమెరికను ప్రతినిధులం సమావేశమై జాగ్రత్తగా పరిశీలించాము. వీరిలో ఒక ప్రతినిధి ఇలా అన్నాడు." మా దేశ ప్రతినిధులలో ఈ సమస్యపై ఏ విధమైన అభిప్రాయ భేదమూ లేదు."

మానవ హక్కుల విషయమై మిత్రరాజ్య ప్రణాళికలోని రెండవ ఆర్టికిల్, 7 వ సబ్ క్లాజుకు 1 వ ఆర్టికిల్‌కు ఏ విధంగా జోడించి అన్వయం చెప్పడమా అని అమెరికను ప్రతినిధులు కొంచెం సేపు ఆలోచించారు. ఒక దేశ అంతరంగిక విషయములో జోక్యం కలిపించుకో కూడదన్నది. 2 వ ఆర్టికిల్ సారాంశం జాతి, వర్ణ, మత విభక్షణను పాటించకుండా మానవ హక్కులను, ప్రాథమిక స్వతంత్ర్య హక్కులను పెంపొంద జేయడం అవసరమని 3 వ ఆర్టికిల్ ఉద్ఘాటిస్తున్నది. అమెరికను ఏ ఒక పక్షాన్ని బలపరచడం లేదనీ, ప్రణాళికలోని అంశాలకు అన్వయం కుదిర్చే విషయమయి ఆలోచిస్తున్నారనీ అమెరికన్ ప్రతినిధులలో ఒకడు తెలియజేస్తున్నాడు. 2 వ ఆర్టికిల్‌లోని 'జోక్యం కలిగించుకోవాలి' అనేమాటకు ఏఅర్థం చెప్పడమా వీరు తాత్పర్యపడుచున్నారు.

దక్షిణాఫ్రికాలో భారతీయుల సమస్యను ఐక్యజాతి సమితి ఈ విధంగా పరిష్కరించ బూనుకున్నట్లయితే వివిధ దేశాలలోని మైనార్టీవర్గాల సమస్యలు ప్రధాన పరిణామాన్ని పొందగలవని కొందరి వాదన.

రాజీకుదరదు

దక్షిణాఫ్రికా భారతీయుల సమస్య రాయబారాలద్వారా పరిష్కార మయ్యే అవకాశ మేదీ కనపించదు ఉభయ పక్షాల ప్రతినిధులను రౌండ్ టేబుల్ సమావేశానికి ఆహ్వానించి పరిష్కారం సాధించవలెనే ఉద్దేశంతో కొంతమంది సభ్యులు ప్రయత్నించారు. మాలపల్లి శాసనాన్ని రద్దు చేస్తేనే శాంతి ఏ విధమైన రాయబారాలకూ సమ్మతించమని భారతీయ ప్రతినిధులు మహా పట్టుదలగా వున్నారు.

దక్షిణాఫ్రికా ప్రతినిధులు ఏమీ మాట్లాడడంలేదు. "నేను వ్యాఖ్యానించవలసిందేమీ లేదు"అని మార్షల్ స్మట్స్ అంటున్నాడు. భారతదేశ ప్రతినిధులు ఈ సమస్యను సాధ్యమైనంత ప్రాధాన్యం ఇవ్వడానికి పూనికతో పనిచేస్తున్నారు. మార్షల్ స్మట్స్ చేసే ప్రకటనను నివాళి చేస్తూ ఎదురు ప్రకటన చేయడానికి శ్రీమతి విజయలక్ష్మి సంసిద్ధపడుతున్నట్లు విశ్వసనీయవర్గాలు తెలుస్తున్నది. ఏ విధంగా వాదిస్తే "ఇండియా కేసు" స్వీకరించి విజయలక్ష్మి జాగ్రత్తగా ఆలోచిస్తున్నది. మొత్తం 21 మంది భారతీయ ప్రతినిధులకు ఒకచోట చేర్చి సమావేశం జరిపింది. పరస్పరం ఒకతీరుకు ఏవిధంగా ఘర్షణారంభో సవిచేయవలసిందీ చర్చించుకున్నారు.

రష్యా చైనాల ఉత్కంఠ

కృష్ణమీనన్‌గారు రష్యా ప్రతినిధి అయిన ఆండ్రీ విషిన్‌స్కీతో సంప్రతించారు. రష్యా, అమెరికా ప్రతినిధులు భారత ప్రతినిధుల వాదనను బలపరచబోతున్నవని తెలుస్తున్నది.

జనరల్ స్మట్స్‌తోను చేయవలసిన ప్రసంగాన్ని ఆఖరు నిమిషంలో, ఇతర దేశాల ప్రతినిధివర్గాలతో సంప్రతించిన మీదట ఉపసంహరించుకున్నాడు.

స్మట్స్ ప్రసంగానికి నుంచి ఘాటైన సమాధానాన్ని తయారుచేసుకొని విజయలక్ష్మి పండిట్ సిద్ధంగాఉంది.

సూచన చేయలేదట

ప్రిటోరియా, అక్టోబరు 31 : దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను రౌండ్ టేబుల్ సమావేశంద్వారా పరిష్కారం చేసుకుంటామని దక్షిణాఫ్రికా ప్రభుత్వం భారతదేశానికి గత ఆగస్టు నెలలో ఏవిధంగానూ సూచించలేదని అధికారపూర్వకంగా తెలుస్తున్నది. దక్షిణాఫ్రికా భారతీయకాంగ్రెస్ వాయిదాతీర్మానంతటయినా ఇట్టి సూచన నొకదాన్ని చేశారట.

అమెరికా ప్రతినిధి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

చూపించుటకు అమెరికా సిద్ధముగానే యున్నది.

భద్రతామండలిలో వీటోఅధికారమును అగ్రరాజ్యాలకు ఉంచవలసినదే. దానిని ఇప్పుడు వెంటనే తొలగించుటకు అమెరికా సమ్మతింపజాలదు.

ఆటంబాంబులను అమెరికా, కెనడా, ఇంగ్లాండుప్రభుత్వములు కలిసి జాయింటుగా తయారుచేయుటకు పూనుకొనినవి.

ఆటంబాంబు నిగ్రహపద్ధతినిగూర్చి పరిశీలించుటకై నియమింపబడిన కమిటీలో అమెరికాతరఫున బెర్నార్డు బారుచ్‌గారు నియమింపబడియున్నారు. ఇతడు మరొక సంగ్రామానికి కృషిచేస్తున్నాడని మోలటోవు అన్నాడు. కాని ఆమాటను నేను అంగీకరించను. యుద్ధం ముగిసిన గత 20 మాసములనుండియు యూరోపుఖండ రాజ్యాలలోను, పసిఫిక్కు సముద్రప్రాంతాలలోను అమెరికా తన సైన్యములను వేవేగంగా తగ్గించుచుసేయున్నది.

గ్రీసుప్రతినిధికూడా మోలటోవుగారు సూచించిన ఆయుధ నిగ్రహవిధానమును ఆమోదిస్తూ ఉపన్యసించెను. యుగోస్లావియా ప్రతినిధికూడా ఆమోదిస్తూ ఉపన్యసించెను.

ఆయుధనిగ్రహ విధానమును గూర్చి సంయుక్తరాజ్యాలసభలో చర్చించవచ్చునని కార్యక్రమ నిర్ణయకమిటీ ఏకగ్రీవంగా అంగీకరించి యీవిషయమును సభాకార్యక్రమములో చేర్చెను. ఈ విషయమును సభాకార్యక్రమములో చేర్చవలెననే తీర్మానమును ఇంగ్లండుప్రతినిధి సోల్ చేకరు కోరెను.

ఆయుధ నిగ్రహ విషయమై మాత్రమేగాక, ఆయా రాజ్యాలకు ప్రస్తుతము ఉన్నటువంటి ఆయుధసైనిక బలమును తనిఖీ చేయవలెను విషయమునుకూడా సంయుక్తరాజ్య మహాసభలో చర్చింపబడగలదు. కాని రష్యాయొక్క ప్రస్తుత సైనికబలమును ఆయుధబలమును ఎంతెంత ఉన్నదో తనిఖీచేయబడుటకు రష్యాప్రభుత్వము ఇంతకాలంనుంచీ అంగీకరించుట లేదు.

విజయలక్ష్మి పండిట్‌గారి ఉపన్యాసం

భారతదేశ ప్రతినిధివర్గమునకు నాయకత్వం వహించిన శ్రీమతి విజయలక్ష్మి పండిట్ గారు యిలాఉపన్యసించారు.

సంయుక్తరాజ్యమహాసభదియొక్క ప్రధాన నియమావళి పునరుద్ఘాటించినందుకు నేను సంతోషిస్తున్నాను. నూతన ప్రచారక ప్రపంచమును సమిష్టి చేయుటకు అమెరికా అవలంబించెడి వ్యవహార ధోరణిని బట్టియే ఇతర రాజ్యాలు అనేకము తమ కర్తవ్యమును నిర్ణయించుకొను చుండును. ఆయుధ నిగ్రహమునుగూర్చి శ్రీరంగనీతులను పల్కినంతమాత్రం చేత ప్రయోజనం లేదు. మాటలను క్రియలలో చూపించాలి.

అమెరికా ప్రతినిధి ఆస్టిను ఉపన్యసించుచుండగా మోలటోవు హర్షధ్వనులు చేసెను.

అల్బేనియా మెయి

అక్టోబరు 22 తేదీని అక్టోబరు 23 తేదీ 4 షిప్పు బ్రిటిష్ యుద్ధనౌకలు అల్బేనియా సమీప ప్రాంతములోనికి వచ్చెను. అల్బేనియా అధికారులు ఆ నౌకలవద్దకు స్టీములాంచిని పంపగా జవాబుకూడా యివ్వలేదు. ఆనాడే బ్రిటిషు విమానాలు సాధారణంగా లేవుమీద ఎగిరెను.

బ్రిటిషువారితో కలిసి గతసంగ్రామంలో పోరాడిన అల్బేనియా ప్రాంతములకు బ్రిటిషు యుద్ధనౌకలు విమానాలు అనుమతి లేకుండా రావడం చాలా అక్రమం. అటువంటి అక్రమచర్యలను నిరోధించవలసినదిగా సంయుక్త రాజ్య మహాసభకు విన్నవించుకొనుచున్నాము అని అల్బేనియా ప్రభుత్వమొక విన్నపమును దాఖలు చేసెను.

పాట్నాకు బ్రిటిష్ పటాలాలరాక

(1 వ పేజీ తరువాయి)

వార్తలు వచ్చినవి. అక్కడికి అందుకల్లరందు వెళ్లింది. ఎంతమంది చచ్చిపోయిరనన్నీ ఎంతమందికి గాయాలు అయిందన్నీ ఇంకా రూఢిపర్తమానాలు రాలేదు.

ఈ వారములోజాలున్నూ అనగా నవంబరు 5 వ తేదీన ముస్లిముల బక్రీద్ పండుగ అయిపోయేటంతవరకున్నూ చాలా గడ్డురోజులు అనన్నీ అందుకల్ల బిహారురాష్ట్రములో ప్రతి జిల్లా మేజస్ట్రీటున్నూ అత్యంత శ్రద్ధతో శాంతిభద్రతలకు భంగము రాకుండా ఉండేటుగా మాదవలసిందన్నీ ఉత్తరువులు జారీచేసినారు.

పాట్నాజిల్లా పుక్‌పుక్ తాలూకాలోని కొన్ని గ్రామములో వర్గసామరస్య సంక్షోభము వచ్చి పోయినా రు. 72 గాయాలు అయినవి. అక్కడక్కడ కొట్లాటలు-ఇండ్లు తగలబెట్టడము-బాకులతో పొడిచివేయడము ఈరోజునసాగింది. షుజాగంజ్ బజారులో అనేకదుకాణాలు కొంచిపేసినట్లు తెలుస్తున్నది. చచ్చిపోయిన వారిలో ఒక డాక్టరున్నూ ఆయన కాంపౌండరున్నూ ఉన్నట్లు తెలుస్తూఉంది. సాయుధ పోలీసులు కీలకస్థానాలలో కాపలాకాస్తున్నారు. భాగల్‌పూరుజిల్లా మేజస్ట్రీటు ఈరోజున 144 సెక్షన్ అమలుపరచినాడు.

చాప్రా విద్యాలయాల మూసివేత

పాట్నా, అక్టోబరు 31: చాప్రాలోని విద్యాలయాలన్నిటినీ నవంబరు 11-వ తేదీ వరకూ మూసివేయవలసిందని శరణ్ జిల్లా మేజస్ట్రీటు ఉత్తర్వు చేశాడు.

బీహారు అల్లరులపై తంతివార్తలు

ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపాదన నిరాకరణ

న్యూఢిల్లీ, నవంబరు 1.'బీహారురాష్ట్రంలో సుతకలహాలపై తంతివార్తలను నిలిపివేయడమవుతున్నది,'అనిముస్లిలీగ్ సభ్యుడు సామన్‌గారు తెచ్చిన అర్జన్సీ మెంటు ప్రతిపాదనను అధ్యక్షుడు తోసివేశాడు. హోం శాఖగాని, తపాలాతంతి శాఖగాని ఈ తంతివార్తలను నిలిపివేయవలసిందని ఉత్తర్వు చేయలేవని హోం శాఖామంత్రి, తపాలాశాఖామంత్రి నేటి కేంద్రశాసనసభలో ప్రకటించారు.

గాంధిజీ శైత్యభారం

(1 పేజీ తరువాయి)

ణాన్ని ఒక్కరోజు వాయిదా వేయవన్నటయితే, రైల్వే సౌకర్యాన్ని, నౌకా సౌకర్యాన్ని ఏర్పాటు చేయడానికి వీలుంటుందని గాంధిజీకి బెంగాల్ అధికారులసలహా ఇచ్చారు.

ఆయా ప్రాంతాల స్థానిక నాయకులు వచ్చి తూర్పు బెంగాలు ఘోర దురంతాలనుగురించి మహాత్మునికి సమగ్రంగా తెలియజేశారు. ప్రధాని సుహ్రవర్దీతో గాంధిజీ మనస్సు విప్పి ముఖాముఖిగా సంప్రతించాడు. పత్రికలలో ప్రకటిస్తున్న వార్తలు పూర్తిగా అతిశయోక్తులేనని ప్రధాని మహాత్మునికి చెప్పబోయినాడు. నవఖాళీ, కలకత్తా దురంతాలు అతిశయోక్తులే అనకున్నప్పటికీ, నిజంగా జరిగిన సంఘటనలకైనా ఏవరో ఒకరు బాధ్యత వహించక తప్పదు కదా అనిగాంధిజీ సుహ్రవర్దీతో అన్నట్లు తెలుస్తున్నది.

అశాంతి ప్రజ్వరిల్లిన ప్రాంతంలో ప్రతి మారుమూలకూ వెళ్లి ప్రత్యక్షంగా చూడవలచినట్లు గాంధిజీ పట్టువలగా వున్నాడు.

భారతసమస్యపై పెద్ద చర్చ ఏదీ ఉండదా?

రామస్వామి సభ్యుడు చక్రవర్తి ఉపన్యాసం

లండన్, అక్టోబరు 31: నవంబరు 12 వ తేదీన బ్రిటిషు పార్లమెంటు సమావేశమైనప్పుడు సార్వభౌముడు భారతదేశాన్ని గురించి ఉపన్యసిస్తాడు. ఆంధ్రరాష్ట్రీయం రాయబారం వెళ్లినప్పటినుంచి, నవంబరు 12 వ తేదీవరకూ భారతదేశంలో జరిగిన రాజకీయ సంఘటనలను సార్వభౌముడు తన ఉపన్యాసంలో సమీక్ష చేస్తాడని రాజకీయ విషయజ్ఞులు అభిప్రాయపడుతున్నట్లు రాయిటర్ రాజకీయ విలేఖరి ఫ్రేజర్ వైటన్ వ్రాస్తున్నాడు.

భారతదేశం ఎడల బ్రిటిషుప్రభుత్వం అనుసరించే విధానంలోని ఏ కొత్త అంశాన్నీ సార్వభౌముడు తన ఉపన్యాసంలో బయటపెట్టబోతున్నాడని ఎవరూ అనుకోవడం లేదు. పార్లమెంటు సమావేశం కొత్తగా ప్రారంభమయేటప్పుడు బ్రిటిషు చక్రవర్తి ఉపన్యసించడం ఒక ఆచారం. ప్రభుత్వకార్యక్రమాన్నీ, శాసననిర్మాణాంశాలను రాజుచేత ముందుగా చెప్పిస్తారు.

చక్రవర్తి తమ సభలో ఉపన్యసించినందుకు అభినందిస్తూ సభ్యులు ఒక తీర్మానాన్ని గురించి చర్చిస్తారు. భారతదేశ వ్యవహారాలపై ఒకరోజు చర్చజరపడం అవసరమనే ప్రతిపాదనను కన్సర్వేటివ్ సభ్యులు ఆచర్చ సందర్భాన్ని కోరవచ్చు. కొన్ని వర్తమానాలనుబట్టి కన్సర్వేటివ్ సభ్యులు బహుశా ఇలాకూడా కోరరేమోననీ, విదేశవ్యవహారాలపై మాత్రం రెండురోజులు చర్చజరగవచ్చుననీ తెలుస్తున్నది. భారతసమస్యపై కొంతమందిసభ్యులు కొన్ని ఉపన్యాసాలు చేయవచ్చు.

కామన్సుసభలో ఎన్నిప్రశ్నలు వీలైతే అన్నిప్రశ్నలువేసి సాధ్యమైనన్ని విషయాలను ప్రస్తుతానికి సేకరించి, డిసెంబరు వరకూ పెద్దచర్చ ఏదీ జరపకుండా వుండవలెనన్నది. కన్సర్వేటివ్ పక్షంవారి అభిప్రాయం.

భారతదేశంలో జరుగుతున్న ప్రముఖ సంఘటనల ఫలితాలు స్పష్టపడడానికి ఇంకా కొంతకాలం పట్టవచ్చు కాబట్టి వాటిపై గబగబా చర్చజరపవలెనే ఉద్దేశం తమకు లేనట్లు బహుకన్సర్వేటివ్ ప్రముఖుడు అంటున్నాడు. చర్చిల్ అభిప్రాయంకూడా ఇల్లాగే వున్నట్టు తెలుస్తున్నది. భారతదేశ రాజ్యాంగ పరిణామం ఒక సునిశితస్థితికి వచ్చింది కాబట్టి, ఇప్పట్లో చర్చ ఏదీకూడదన్నదే ప్రభుత్వంవారి ఉద్దేశంకూడా.

సార్వభౌముడి ఉపన్యాసంపై రెండు వారాలపాటు చర్చజరుగుతుంది. మూడు వారాలైనా చర్చజరగాలని చర్చిల్ అభిప్రాయం. విశ్వరాజ్యసమితి మొదలైన ఏ సమస్య విషయంలోనైనా ముఖ్యమైన వివాదం ఏర్పడితేనే తప్ప విదేశవ్యవహారాల చర్చలో ఘర్షణేదీవుండదనె భావించడమవుతున్నది.

ద. ఆఫ్రికాసత్యాగ్రహమునకు సహాయము

న్యూఢిల్లీ, నవంబరు 1 : 'ద. ఆఫ్రికా సత్యాగ్రహము ప్రారంభమైన నాటినుండియు భారత ప్రభుత్వ కార్యకలాపములన్నియు ఆ ఉద్యమమునకు నైతికసహాయము సంగునట్టివిగానుండెను.' అని విదేశాంగ వ్యవహారముల సభ్యుడు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు నేడు భారత శాసనసభలో ప్రకటించిరి.

శ్రీ ప్రకాశ్‌గారి అనుబంధ ప్రశ్నకు సమాధానమొసంగుచు నెహ్రూగారు పై విధముగా చెప్పిరి. సభవారు ఆయన ప్రకటనను హర్షించుచు కరతాళధ్వనులు గావించిరి. 'ఏ రూపమున ప్రారంభ మయ్యెనో ఆరూపమున ద. ఆఫ్రికా సత్యాగ్రహ మింకను సాగుచున్నది. అనగా మూలపల్లి శాసనమును భారతీయులు సాత్వికముగా నిరోధించుచు మినహాయింపబడిన ప్రాంతములలో భూమిని శాంతియుతముగా ఆక్రమించుకొనుచున్నారు. సత్యాగ్రహుల నింకను రయటస్ ఎస్టేట్స్ అక్టు క్రింద అరెస్టుచేసి ఛార్జీలు పెట్టుచున్నారు' అని పండితనెహ్రూగారు చెప్పిరి.

ఆ. ప్రె.

రాజకీయఖైదీల సౌకర్యాలు

మదరాసు, నవంబర్ 1: మదరాసు ప్రభుత్వంవారు రాజకీయ ఖైదీలకు యిచ్చుచున్నట్టి ఎ. బి. తరగతులు తొలగించి, ఒక ప్రత్యేకతరగతిగా చూచుటకు నిశ్చయించిరి. (ప్రస్తుతం జెయిళ్లలో రాజకీయ ఖైదీలు లేరు.) వారికి ప్రస్తుత బి.తరగతి ఆహార సౌకర్యములు, కాగితాలు పుస్తకాలు దుస్తులు, పర్సీలు మంచాలు సబ్సిడీవిషయంలో ఎ. తరగతి సౌకర్యాలుండును. వ్యాయామానికి పుటుబాలు, టెన్నిసు బాడుమింటను ఏర్పాటుచేయబడును. ఏ ఖైదీ స్వేచ్ఛను తరగతిలోనుండాలి అన్నది ప్రభుత్వంవారే నిర్ణయింపదగునుగాని, మేజస్ట్రీటుకాదు.





బొమ్మలలో పైది
మా 'న్యూ న్యూచ్‌లెస్'
క్రిందిది 'న్యూ సిల్లిడర్'

నమ్మకము దానికి తోడు
చూపఱిదనము

నమ్మకమే మంచి గడియారము యొక్క లక్షణములలో ముఖ్యమైనది. పైము సరిగా చూపును. దృఢముగా నుండును. చాలకాలము మన్నును. ఇవన్నీ "వెల్డెండ్" పేరుతో పెనగొని యున్నవి.

చూపఱిదనముగూడ ముఖ్యమైన విషయమే. అందమైన గడియారం చూచుటకు సంతోషప్రదంగా వుంటుంది. దాన్ని ధరించడం గర్వింపదగిన విషయం. కేసు డిజైను. విషయములలో, వెల్డెండు గడియారములు, మాతనలక్షణముల కనుగుణముగా వుండును.

పరిమితములైన దిగుమతులవల్లా, అత్యధికమైన గిరాకివల్లా, మేము ప్రకటించిన ప్రతి గడియారాన్నీ సప్లయిచేయజాలము గాని సాధ్యమైనంతవరకు సహాయపడగలము

వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ, బొంబాయి అండ్ కలకత్తా.

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

ఇండియా ప్రభుత్వము

డిస్పోజల్సు

అమెరికన్ ఆర్మీ తాలూకు మిగిలిపోయిన స్టోరులు

ఈ క్రింది అమ్మకములు జరుగును

లాండరీలు, బేకరీలు బాచింగ ప్లాంట్	— కేటలాగు నెం. C/US/పది 3 వెల రు.	2/-
సబ్బులు	— కేటలాగు నెం. C/US/పది 4 వెల రు.	1/-
మైల్డు స్టీల్ పైపు	— కేటలాగు నెం. C/US/పది 5 వెల రు.	2/-
ల్యాబ్రికేటింగ ఆయిల్సు, గ్రీసులు	— కేటలాగు నెం. C/US/పది 6 వెల రు.	2/-

ఈ క్రింది చోట్ల క్యాటలాగులు దొరకును:—

1. డైరెక్టరేట్ ఆఫ్ యునైటెడ్ స్టేట్సు ట్రాన్సుఫర్సు
   6, ఎస్‌ప్లనేడ్ ఈస్టు, కలకత్తా.
2. రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు)
   కలకత్తా -6, ఎస్‌ప్లనేడ్ ఈస్టు, కలకత్తా.
   బొంబాయి-నుర్కంబైల్ ఛేంబర్సు, గ్రాహమ్‌రోడు, బెల్లార్డు ఎస్టేట్.
   లాహోరు -జి. పి. ఓ. స్క్వేర్, మాల్.
   కాన్పూర్ -15/159 సివిల్ లైన్స.
3. డిప్యూటీ రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు)
   కరాచీ -వారియావా బిల్డింగు, మాక్‌లియోడ్ రోడు.
   మద్రాసు -యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్‌ప్లనేడ్.

ప్రతి కేటలాగులోను టెండరుచేయుటకు సంబంధించిన సలహాలతో బాటు టెండరు ఫారములు కూడ యుండును.

పై కేటలాగులకు సంబంధించి టెండరు చేయుటకు ఆఖరు తేదీ 1946 డిసెంబరు 2-వ తేదీ.

ఈ క్రిందివారిచే చేయబడు మిగతా ప్రకటనలకై వేచియుండుడు:

డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిస్పోజల్సు
డైరెక్టరేట్ ఆఫ్ యునైటెడ్ స్టేట్సు ట్రాన్సుఫర్,
6, ఎస్‌ప్లనేడ్ ఈస్టు, కలకత్తా.

'బోరోఫాక్స్'

బోరిక్ ఆసిడ్ తైలము

చిన్న గాయముల కొరకు 'బోరోఫ్యాక్స్' తైలము విషప్రాణులను చంపు నస్తుతగినదిగ చిన్న చిడ్డల పిర్రల పగుళ్లు బాగుపడుచున్నవి. రాసుందుచున్నవి ఇది నాడ తగినది. చలిగాలి చేతను యెండ చేతను లేచ్చుచున్న చర్మపు మంటన్ను కండ్ల మంటన్నుచల్లగా చేయుటకు ఇది మంచిది.

రెండు విధములైన సీసాలు.

బరోజ్ వెల్‌కం అండ్ కంపనీ. లండన్ (ఇంగ్లాండ్) అండ్ బొంబాయి

BURROUGHS WELLCOME & CO., LONDON (ENGLAND) & BOMBAY
(The Wellcome Foundation Ltd.)

ఈ 'టోలుగేటు' పద్ధతి రద్దు కావాలి

డిటెన్షన్ విధానంపై రంగారావు గారి అభిప్రాయం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాధ్యక్షులు ఎస్. జి. రంగారావుగారు ఈ మధ్య ఒంగోలు విద్యార్థి కాంగ్రెస్‌వారు ఏర్పరచిన సభలో ఉపన్యసిస్తూ డిటెన్షన్ విధానాన్నిగురించి ఇల్లా అన్నారు:

ఈ పరీక్షలు ఎందుకు పెడుతున్నారో తెలియటంలేదు. విద్యార్థుల కర్థమయేటట్లు బోధించటం పంతుళ్ల పనేగాని, పబ్లిక్ పరీక్షలకు పొయ్యేలోపుగ ఈ టోలుగేటు పద్ధతి బొత్తుగా బాగుండలేదు. విద్యార్థికి చదవాలన్న జ్ఞానం కలగాలిగాని పంతుళ్లకేమీ అవసరం లేదనుకుంటా. పంతుళ్లలో సత్తాఉంటే ఒకటికి నాలుగుసార్లు బోధించటం బాగుంటుందే గాని చేతగాక "వడపోత" పోయడం మాత్రం ఒప్పదానిచర్య.

"మీరు ఈ పరీక్షలు, యీ డిటెన్షన్లకు వ్యతిరేకించాల్సిందే, ప్రతిఘటించాల్సిందే మీలో మీ విద్యార్థి కాంగ్రెసులో సత్తా సామర్థ్యాలున్నంతవరకు మీరు మంత్రులను గాని, ఎవరినిగాని బ్రతిమాలకోవటం కేవలం చేతగాని పని. మీరు దృఢంగా నిలబడి, త్యాగాలుచేసి, వీటిని ప్రతిఘటించారంటే, ఇంతటి సత్తా సంపాదించిన విద్యార్థి కాంగ్రెసు పుష్యమశ్రేష్ఠి అందరు గుర్తిస్తారు. మీ పని సెరవేరుతుంది. మీ సాహసకార్యాలకు మేము గర్విస్తాం గూడా. రాష్ట్రకాంగ్రెసు ఎల్లప్పుడు మీ అండన ఉంటుంది. మీరు 18 వ తేదీ సమ్మె చేయడం గూడ సమంచితమైనదే. అయితే శాంతియుతంగా, మర్యాదగా సమ్మెజేయాలి. కాంగ్రెసు మంత్రులనుగాని, విద్యాలయాధికారులనుగాని అవమానించ గూడదు. యిది మాత్రం మీరు గుర్తుంచుకోవాలి."

మంతెన వెంకట్రాజుగారి ప్రకటన

మంతెన వెంకట్రాజుగారు గుంటూరు నుంచి ఈ దిగువ ప్రకటనచేశారు. ఎ. సి. కాలేజి ప్రిన్సిపాలు, కాలేజి మూసివేయడం అక్రమం. విద్యార్థులవల్ల తప్పుఉంటే దండించాలి కాని, కాలేజి మూసివేయడం నిరంకుశంగా ఉంది. అనవసరంగా కొందరు విద్యార్థులను తొలగిస్తానన్నందువల్లనే ఈ పరిస్థితి సంభవించింది. ఈ విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని రాజీమార్గం చూపాలి. కొందరిమీద ఏవో ఆరోపణలున్నవని కాలేజీనే మూసివేశారు కాబట్టి, మిగతా విద్యార్థులు లాయర్ నోటీసు ఇచ్చి, డామేజీ బాబా వేయవలసి వుంటుంది. విద్యార్థుల తల్లి దండ్రులు కూడ ఇందు జాగ్రత్త పడవలెను.

సి. వి. కె. రావుగారి ప్రకటన

ఆంధ్రరాష్ట్ర శ్రేయస్సు యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సి. వి. కె. రావుగారు ఈ దిగువ ప్రకటన చేశారు.

విద్యార్థులు సమ్మెచేయరని, బాధ్యత స్థానములలోఉన్న విద్యాశాఖాధికారులను గుంటూరు, బందరు ప్రిన్సిపాలులు రెండు కాలేజీలను మూసివేయడము సబబైన పని కాదు. ఇది విద్యార్థులపై కక్ష తీర్చుకోడమా లేక తలిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడమా! కాలేజి విద్యార్థులకు డిగ్రీలిచ్చి బయటికి పంపివేయడమే కాకుండా, ప్రిన్సిపాలులపై ప్రత్యేక బాధ్యతఉంది. సద్దిచెప్పి నివారించడములో వారి కష్టాలు తెలుసుకొని, తగిన మార్గము చూపవలసిన కర్తవ్యము ప్రిన్సిపాలులపై ఉంది. పరీక్షలకు సంపకుండా ఆపెడి డిటెన్షను విధానము, సేరమానేసారని సెపమంపిన డబ్బు జరిమానాలు అధికారులు వేయడము విద్యార్థులను సక్రమ విధానములోపెట్టే మార్గాలు కావని నాగరికత ప్రపంచము స్థిరించింది. ఈ నాడు విధానాలు పోవాలి.

విద్యార్థులచె నిరసనసమ్మెలు పిల్లలపై వచ్చాయి. ఇవి త్వరగా పరిష్కరించి కాలేజీలు సక్రమంగా నడపాలి.

ఆంధ్ర యూనివర్శిటీసైన్, చాన్సలరు త్వరగా జోక్యము కలుగచేసుకోవాలి. విద్యాశాఖా మంత్రి కాలేజీ విద్యావిధానము సక్రమపద్ధతుల్లో నడిపే మార్గాలు నిర్ణయించాలి.

విద్యార్థుల కర్తవ్యం

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ఎ. యస్. ఆర్. కృష్ణగారు విద్యాశాఖామంత్రినీ, ప్రధాననీ కలసి తిరిగి గుంటూరువెళ్తూ ఈ దిగువ ప్రకటన చేశారు.

విద్యార్థి కాంగ్రెసు పిలుపు సంబంధాన ఈ నెల 18వ తేదీన ఆంధ్రదేశంలో అన్ని కేంద్రాలల్లోను డిటెన్షను వ్యతిరేక దినోత్సవములు జరిపివేయుటకు విద్యార్థి లోకాన్ని అభినందిస్తున్నాను. ఈ సందర్భములో కొందరు పాఠశాలాధికారులు విద్యార్థులకు జరిమానా విధించినట్లు కొట్టినట్లూ, గాయపరచినట్లూ, దుర్భాషలాడినట్లూ మాకు రిపోర్టులు వస్తున్నాయి. ఈ అమానుష కృత్యాల్ని ప్రతిఘటిస్తూ సమ్మెచేస్తే దానికి విరుద్ధంగా బందర్, పిఠాపురం మొదలైనచోట్ల కాలేజీ పాఠశాలలు కాలనియమము లేకుండా మూసివేయటం జరిగింది. ఈ విషయం విద్యాశాఖా మంత్రికి ప్రధాని ప్రకాశం పంతులుగారికీ, తెలియజేసినాను. సాధ్యమయినంతవరకు వెంటనే మూసివేసిన కాలేజీలు, హైస్కూళ్లు తెరిపించుదునని విద్యాశాఖా మంత్రిగారు వాగ్దానము చేసినారు. పిఠాపురంలో సమ్మె సందర్భములో 26 మందిని అరెస్టు చెయ్యడంగూడ జరిగింది. ఇలాంటి కల్లోలాలు ఏ కేంద్రములో జరిగినా ఎప్పటికప్పుడు వివరంగా రాష్ట్ర విద్యార్థి కాంగ్రెసు కార్యాలయానికి తెలియజేస్తూ ముందు గడంగు చర్య విషయమై విద్యార్థి కాంగ్రెసు ఇచ్చే పిలుపుకి తయారుగా ఉండాలని విద్యార్థులను హెచ్చరిస్తున్నాను.

బాధ్యత ప్రభుత్వానిదే

ఒక హైస్కూలు ఉపాధ్యాయుని అభిప్రాయం

అక్టోబరు 28-వ తేదీ ఆంధ్రపత్రికలో రాష్ట్రీయ విద్యాశాఖమంత్రి శ్రీ టి. ఎస్. అవినాశలింగంచెట్టిగారి రీతిగా ఉపన్యసించినట్లు ప్రచురించారు:

"సెలక్షన్లవల్ల, డిటెన్షన్‌లవల్ల చాలా మంది విద్యార్థులు మానసికముగా చాలా సంకటపడుతున్నట్లు తెలుసుకొన్నాను. ఈవిషయము సంకటానికి కారణమైనందున విచారపడుతున్నాను. ఈసంస్థల ఆంతర్యవ్యవహారములలో జోక్యము కలుగజేసుకోవేందుకు ప్రభుత్వానికి ఏవిధమైన అధికారములేదు."

ఈ వాక్యములనుబట్టి విద్యార్థుల డిటెన్షనువిషయములో ప్రభుత్వానికి ఏవిధమైన జోక్యము లేదనియు, ఈ బాధ్యత అంతయు పాఠశాల ప్రధానోపాధ్యాయులదే యనియు మంత్రిగా రభిప్రాయపడినట్లు తోచుచున్నది. అదియే వారి ఆశయమైనచో నది మిక్కిలి ఆశ్చర్యకరమనుటకు సందేహము లేదు.

యస్. యస్. యల్. సి. నిబంధనలలో సబ్సిడియరీరూలు 3, రెండవ పేరాలో ఈ విధముగ కానింపబడియున్నది: తిక్కిన ఫారములలో ఏసూత్రములపై ప్రమోషన్లు చేయుదురో అటువంటిసూత్రములనే అనుసరించి విద్యార్థులను స్కూలుఫైనలు పరీక్షకు హాజరగుటకు సెలక్టు చేయవలెను.

ఈ డిటెన్షన్ విధానముపై పెక్కుచోట్ల సమ్మెలు తీవ్రముగా జరుగుచున్నవి. మంత్రిగారి అభిప్రాయమునుబట్టి యీడిటెన్షనులకు ప్రధానోపాధ్యాయులే బాధ్యులగుదురు.

ఈ పైన ఉదహరించిన సబ్సిడియరీ రూలునుబట్టి డిటెన్షన్ తప్పక చేయవలసినదిగా ప్రభుత్వమువారి ఆజ్ఞయైనట్లు స్పష్టమగుచున్నది. ప్రభుత్వమువారి ఉద్దేశము డిటెన్షను ఉండకూడదనియే ఐనచో వారు ప్రధానోపాధ్యాయుఖ కందరకు అట్టిశాసనము పంపించినయెడల ఈ సమస్య ప్రశాంతముగా పరిష్కార మగును.

ఇదివరకు, వయోధికులైనవారిని వారికి మార్కులు తక్కువవచ్చినప్పటికీ తప్పనిసరిగా పబ్లికుపరీక్షకు పంపుడని గవర్నమెంటువారు శాసనము చేసియున్నారు. ఇప్పుడు అట్లే ఎవరినిన్ని డిటెనును చెయ్యకర్దని ఆజ్ఞకూడా గవర్నమెంటు వారు చేయవచ్చును. అట్లు చేసినయెడల విద్యార్థులు సమ్మెలుచేయవలసిన సంక్లిష్ట పరిస్థితులుకూడ ప్రధానోపాధ్యాయులమీద నేరగమైన దురభిప్రాయములు లేకుండుటకు వీలగును. విద్యార్థులు, పాఠశాలాధికారులు, విద్యాశాఖాధికారులు సామరస్యముతో సంచరింపగలుగుదురు.

బందరు విద్యార్థులసభ

28 వ తేదీన స్థానిక విద్యార్థులు, విద్యార్థినులు, పురజనులు శ్రీ సుండిలి వెంకటకృష్ణారావుగారి అధ్యక్షతను సమావేశమైనారు. సుంకర సత్యనారాయణ, ఆంజనేయశాస్త్రిగార్లు మద్రాసు వెళ్లి, వచ్చిన రాయబారవర్గము తిరుపున మాట్లాడినారు. విద్యార్థులకు సహకారముగా పెదమనియు, డిటెన్షను విధానము తీసివేయుటకు కొంతిశాలము పట్టవనియు, మీరు తొందరపడద్దనియు మంత్రులందరు చెప్పినారని చెప్పారు. బందరు కాలేజీని వెంటనే తెరచే రీతిలో చేస్తామని కూడా చెప్పినారట. శారదగారు మాట్లాడుతూ కాలేజీ హైస్కూళ్లలో విద్యార్థుల ఇబ్బందులనుగూర్చి వివరించారు. జగన్నాథరెడ్డిగారుమాటలాడుతూ విద్యార్థులు ఉత్సాహంతో వుండవలెననీ, తుదిమాటలను ఇచ్చుట ఆత్మ గౌరవమునకు భంగమనీ చెప్పారు. అధ్యక్షులు హిందూకాలేజీ హైస్కూళ్లను వెంటనే తెరవాలనీ; విద్యార్థులందరు తమప్రాణము లున్నంతవరకు హక్కులకొరకు పోరాడవలెననీ హెచ్చరించారు. తరువాత విద్యార్థివిద్యార్థిను లందరు గొప్ప ఉత్సాహంతో బయలుదేరి హిందూకాలేజీ హైస్కూళ్లను తెరవాలంటూ పట్టణమంతా తిరిగారు.

వాలంటీర్ల సమావేశము

పరుచూరు సుశీలగారి అధ్యక్షతను వాలంటీర్లు సమావేశమైనారు. తాలూకాలకు ప్రచారమునకు వెళ్లినవారు ప్రతిగ్రామములోను విద్యార్థులకు ఎలా సహాయం చేస్తానన్నది వివరించి చెప్పారు. వాలంటీర్లు క్రమశిక్షణతో కార్యక్రమప్రాణము లున్నంతవరకు పోరాడుటకు తీర్మానించారు.

విద్యార్థుల కోర్కెలు

కార్యాచరణసంఘం ప్రకటన

డిటెన్షన్ వ్యతిరేక దినోత్సవసందర్భములో విద్యార్థులకు జరిమానా విధించుచు జారీచేసిన ఉత్తరువులను ఉపసంహరించుకోవాలి, వెంటనే హిందూ కాలేజి ప్రిన్సిపాలయిన కాజ శివరామకృష్ణారావుగారిని ప్రిన్సిపాల్ పదవినుండి తొలగించాలి.

ఏ విద్యార్థిపైనా ఈసందర్భములో కాలేజీ, హైస్కూళ్లలో యే విధమయిన చర్యలు తీసుకోరాదు.

విద్యార్థి యద్దనపూడి రంగారావు తల పగల గొట్టించిన హెడ్మాష్టరు, విద్యార్థి పికెటర్లపై కారును నడిపి కోటేశ్వరరావును గాయపరచిన ప్రిన్సిపాలు గారలపై ప్రభుత్వము వెంటనే చర్యతీసుకోవాలి. మావద్ద డబ్బు వసూలుచేసియు క్యాలెండరులు, క్యాటలాగులు, సూర్జయినలు ఇవ్వకు. కాలేజి యూనియను గేమ్సుకమిటీకి డబ్బుతీసుకొన్నప్పటికి దానిని విద్యార్థులతో సంబంధము లేకుండా నడుపుతున్నారు. యెవరైనా ఈ విషయము అడిగితే కాలేజీనుండి పంపివేసెదమని బెదిరిస్తారు.

కామన్ డబ్బు సక్రమముగా విద్యార్థులకు ఇవ్వకలెను.

ద్వితీయ, చతుర్థ సంవత్సర విద్యార్థులకు, స్కూలుఫైనలు విద్యార్థులకు డిటెన్షన్ పరీక్షలు తీసివేయవలెను.

పరీక్షలకు తెల్లకాగితములు కాలేజీ వారే సప్లయి చేయవలెను.

గేమ్సుకమిటీ, కాలేజీయూనియన్, హాస్టలుకమిటీ మొదలైన ప్రిన్సిపాలు గారి నియంతృత్వము తొలగించి విద్యార్థులు ప్రజాస్వామికముగా ఆ సంస్థలను నడుపునట్లు చేయవలెను.

రాజకీయ కారణములవల్ల యేవిద్యార్థిని శిక్షింపరాదు. ఇదివరలో ఆకారణములవల్ల శిక్షించిన విద్యార్థులను తిరిగి కాలేజీలో కాని, హైస్కూళ్లలో కాని, జేరవలచిన చేర్చుకొనవలయును.

విద్యార్థులకు సరియైన హాస్టలులు యేర్పాటుచేయవలెను. కాలేజీ హాస్టళ్లనుండి వెళ్ళదలచుకొన్న విద్యార్థులనుండి యస్టాబ్లిష్‌మెంటు ఛార్జీలకొరకు జారీచేసిన ప్రిన్సిపాలుగారి నోటీసును వెంటనే రద్దుచేయవలెను.

లైబ్రరీ, రీడింగురూములను అభివృద్ధి పర్చవలెను.

ఉపాధ్యాయుల, అటెండర్ల, గుమాస్తాల, బ్యాట్రోళుల జీతాలను హెచ్చించవలెను.

కాలేజీమాగజీన్‌ను విద్యార్థులె నడుపవలెను. ఉపాధ్యాయులు సలహాదార్లుగా మాత్రమే యుండవలెను.

కాలేజీకి కావలసినంతమంది సమర్థులైన ఉపాధ్యాయుల నియమించవలెను.

విద్యార్థులకు సరిపోవు లేబరేటరీని యేర్పాటు చేయాలి.

కాలేజీలో విద్యార్థులకు సరియైన వసతులు యేర్పాటు చేయవలెను.

విద్యార్థులకు అటసాకర్యములు యేర్పాటుచేయవలెను. విద్యార్థినుల సౌకర్యమునకు లేడీ అటెండరును యేర్పాటు చేయవలెను.

కాలేజీకమిటీ యెన్నికలు సక్రమమైన పద్ధతిలో జరుపవలెను.

కాలేజీహాస్టలులో కుల, మత వివక్షత లేకుండా విద్యార్థులను చేర్చుకోవలెను.

పిఠాపురం హైస్కూలు విద్యార్థుల సమ్మె సమాప్తి

హెడ్మాస్టరుగారి హామీ

పిఠాపురం, అక్టోబరు 29: ఈ పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు తనికెళ్ల సత్యనారాయణ, వాడ్రేవు గోపాలకృష్ణ, గాదుబుచ్చి వెంకట్రావు, కిళాంబి తాతాచారి, చెలికాని భావనరావు ప్రభృతులు హెడ్మాస్టరు చిల్లంగి భీమసేనరావుగారిని కలుసుకొని సంప్రతించిన దాని ఫలితంగా స్థానిక హైస్కూలు విద్యార్థుల సమ్మె సమాప్తమైంది. విద్యార్థులు నిన్న మధ్యాహ్నం 12 గంటలకు స్కూలు కు వెళ్లారు.

18 వ తేదీ సమ్మె సందర్భములో విధించిన శిక్షల విషయంలో, ఎక్కడ స్కూళ్ళవారు ఏ విధంగా చేస్తే తాము ఆ విధంగానే చేస్తామనీ, కక్ష కొద్దీ ఏ విద్యార్థినీ డిటెయిన్ చేయరనీ, హెడ్మాస్టరుగారు హామీ ఇచ్చారు.

ఫుట్‌బాల్‌పూట్సు 1, 2 లేదా X-మార్కింగు చేయుటకు యిపుడు ప్రజలంతా విరగబడుచున్నారు. దానికి కావలసింది రెండు అణాలు మాత్రమే. అయితే మీ కూపను "టిటిల్ పుడ్స్" అయివుండాలి. ఎందుకంటే మంచి డివిడెండ్లను వెల్లించుటలో ప్రపంచమున వారే పేరుపొందారు. వివరములకు ఆర్. ఎం., డి. సి, పటేల్ హౌస్, పటేల్, బొంబాయికి వ్రాయండి.

మదరాసునుండి

విమాన ప్రయాణము

	ఛార్జీ
హైదరాబాదు (2 గంటల 20 నిమిషములు)	రూ 65/-
నాగపూర్ (4 గంటల 30 నిమిషములు)	రూ 130/-
భోపాల్ (6 గంటల 20 నిమిషములు)	రూ 160/-
గ్వాలియర్ (8 గంటల 5 నిమిషములు)	రూ 190/-
ఢిల్లీ (9 గంటల 40 నిమిషములు)	రూ 230/-

ఇతర వివరములకు యీ క్రిందివారికి వ్రాయుడు:

డక్కన్ ఎయిర్వేస్
సెంట్ థామస్ మౌంట్ ఏరోడ్రోమ్.
ఫోన్ - 88955.
మీనంబాకము - మదరాసు.

ట్రావెల్సు లిమిటెడ్,

సెలవులు కూడ కలుపుకొని అన్ని రోజులలోను తెరచియుండును.

9, మౌంట్ రోడ్డు - మదరాసు.
ఫోన్ - 8575.

అలుమినియం సోపు డబ్బాలు

ఆకర్షించు క్వాలిటీలోను, సైజులోను దరంలోను మావద్ద దొరకును. స్టాకిస్టులకు, అలుమినియం వ్యాపారులకు యెత్తున ఐటం.

D. S. S. RAJAN & CO.,
No. 1, Kandappa Achary St.,
Vepery P.O. MADRAS.

కావలెను

ఇండస్ట్రీస్ అండు కామర్సు డిపార్టుమెంటు

మదరాసులో గవర్నమెంటు ఫిషరీస్‌వారిచే 1946-వ సం॥ డిసెంబరు 3-వ తేదీ మంగళవారమునుండి, 1947-వ సం॥ జనవరి 13-వ తేది సోమవారమువరకు, అనగా 6 వారముల కాలముపాటు నిర్వహింపబడు ఇన్‌ల్యాండు ఫిష్‌ఫార్మింగులో తరిఫీదు పొందుటకు ప్రజలనుండియు, స్థానిక సంస్థల పర్యవేక్షణలో నున్నవారినుండియు సంస్థలలో నున్నవారినుండియు దరఖాస్తులు కోరబడుచున్నవి. మొత్తము 15 మంది అభ్యర్థులకు మాత్రము తరిఫీదు యివ్వబడును. అందులో 10 స్థానములు ప్రజలకును, మిగిలిన 5 స్థానములు స్థానిక సంస్థలు, యితర సంస్థలు నియోగించు అభ్యర్థులకును ప్రత్యేకింపబడినవి. దరఖాస్తుదారులు S.S.L.C. కోర్సు పూర్తిచేసియుండవలెను. స్థానికసంస్థలు, ఇతర సంస్థలచే పంపబడని అభ్యర్థులకు మొత్తము తరిఫీదు కాలమున కంతకు రూ 30-0-0 స్టయిఫండ్ యివ్వబడును. గవర్నమెంటు డిపార్టుమెంట్లు స్థానిక సంస్థలు ఇతర సంస్థలచే పంపబడిన అభ్యర్థుల కట్టి స్టయిఫండున్నూ యివ్వబడదు.

దరఖాస్తుదారులు, వారి పూర్తి పేరు, విలాసము ను, పుట్టిన తేదీ, ఊరు, యోగ్యత, యీ తరిఫీదు పొందుటలో గల ఉద్దేశ్యము మున్నగువానిని తెలియచేయుచు, దరఖాస్తులను 1946-వ సం॥ నవంబరు 10-వ తేదీన గాని అంతకుపూర్వము గాని చేరునట్లు ఫిషరీస్ ట్రెయినింగ్ సూపరింటెండెంటు నెం 9, లాడర్సు గేట్ రోడ్డు, పేపేరి, మదరాసుకు పంపవలయును.

గవర్నమెంటు నౌకరులు, స్థానికసంస్థలు, యితరసంస్థల నౌకరులు వారి దరఖాస్తులను క్రమమైన వారిద్వారా పంపవలయును. ఉద్యోగము విషయమై పూచీ యివ్వబడదు. తరిఫీదు అనంతరము కృతార్థులకు సర్టిఫికెటు యివ్వబడును.

డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్
అండ్ కామర్సు, మదరాసు.

కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగు సిండికేట్, లిమిటెడ్.

స్థాపితము: 1925.

వివేకవంతమైన ప్రభుత్వము మ్యునిషేధాన్ని ప్రవేశపెట్టినది. నిషేధమువల్ల కూడబెట్టబడిన అణాలను, రూపాయలను

మీ యింటివద్దనే నిత్యము వసూలుచేయుటకు

ఈ కంపెనీ ఒక ప్రణాళికను సిద్ధపరచినది. ఇదే 'పిగ్మీ డిపాజిట్ స్కీము' ఇది రోజుకు రెండణాలవంటి అత్యల్పమొత్తమునుగూడ సంగ్రహించును. బుద్ధిమంతులైనవారు రసీకమంది దీని సద్వినియోగించుకొనిరి. ఇంకను చాలమంది చేరుచున్నారు.

కంపెనీ ఆస్తులు నాలుగుకోట్లు.

టి. ఏ. పాయ్, బి. కాం (Bom)
ఎ.ఐ.ఐ.బి., ఎఫ్.ఆర్.ఇ ఎస్ (Lond)
జనరల్ మేనేజరు.

పిల్లల బల్ల జిబ్బులు ఉపేక్షింపకుడు-

ఈ రోగారంభ చిహ్నములు తెలిసికొనుడు

మలబద్ధకము, దోషములు, నీళ్ళవిరేచనములు, ప్రేగు జబ్బులు, నిలకడలేని కొద్ది జ్వరము, ఆకలి చుగుకుదనము లేకపోవుట, మందగొడితనము, చిరాకుదనము, కొద్దికొద్దిగా పాట్టపెరుగుట, మొదలగునవి. వ్యాధి సూచించినచో ముదిరి యీ క్రింది లక్షణములు కన్పించును:— 'లివర్' గట్టిపడుట, వుబ్బుట, పచ్చకామెర మున్నగునవి.

తగినజాగ్రత్త తీసికొనుము:

లివర్ అండ్ స్ప్లీన్ స్పెషలిస్టు అయిన జమ్మి వెంకటరమణయ్యగారి పసూరునితో సంప్రదించుడు. వారు దిగువ స్థలములయందు ఆయా తేదులలో, ఉదయము గం॥ 9-11 గంటలకు మధ్యను, సాయంకాలములందు 3 గం॥ 5-30 కు మధ్యను లభించెదరు.

స్థలము.	తేదీ.	అడ్రసు.
మదనపల్లి	3-11-46	మెసర్సు రామ్సన్ అండ్ కో, కెమిస్టులు.
నెల్లూరు	8-11-46	మెసర్సు సి. సుబ్బారావు అండ్ సన్సు, కెమిస్టులు - ట్రంకురోడ్.
తెనాలి	9-11-46	జి. హనుమంతరావుగారు, కెమిస్టులు జనరల్ మర్చెంట్సు.
గుంటూరు	11-11-46	మెసర్సు మెడికల్ అండ్ ఆర్టికల్ ఎంపోరియం, అగ్రహారము.
విజయవాడ	12, 13-11-46	"లివర్ క్యూర్" బ్రాంచి ఆఫీసు, గాంధి నగరము.
నడివాడ	14-11-46	శ్రీ గౌరీ ఆయుర్వేద ఔషధ నిలయము.
మచిలీపట్టణము	15-11-46	మెసర్సు ఆనంద ఫార్మసీ.
ఏలూరు	16-11-46	మెసర్సు రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, మెయిన్ రోడ్.
రాజమండ్రి	18-11-46	మెసర్సు ఈశ్వరదాస్ అండ్ కంపెనీ, మెయిన్ రోడ్.
కాకినాడ	19-11-46	మెసర్సు సిటీ ఎంపోరియం, కెమిస్టులు, జనరల్ మర్చెంట్సు, మెయిన్ రోడ్.
విశాఖపట్టణము	21-11-46	మెసర్సు వైజాగ్ మెడికల్ స్టోర్సు, మెయిన్ రోడ్.

మిగతా వివరములకు:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు,
H. O. మైలాపూర్, మద్రాసు.

బ్రాంచీలు: గాంధినగర్ విజయవాడ, రాజాబజారు, విజయనగరము.

ప్రకటనలు

నర్సరావుపేట డి॥ ము॥ కోర్టులో
O. S. నెం. 417/1946.

వాదులు: నాగసరపు కృష్ణమూర్తి అండు సన్ కంపెనీ పార్టనర్సు, నాగసరపు కృష్ణమూర్తి 2 దొడ్లా వెంకటకోటయ్యా, నర్సరావుపేట.

ప్రతివాది: పర్వారి సుబ్రహ్మణ్యం, సా॥ నెలూరు.

వాదులు ప్రతివాదిపైన రు1573-2-0 లకు దావా తెచ్చినందువల్ల ప్రతివాదికి నోటీసు నిమిత్తము పేపరులో పబ్లికేషన్ నిమిత్తమున్న 8-11-46 తేదికి వాయిదా వేశారు. కనుక వాయిదారోజు ఉదయం 11 గంటలకు హాజరయి ఆక్షేపణలు తెలుపుకొనినచో, యెస్పార్టిచే పరోక్షమందు తీర్మానింపబడునని యిందు మూలముగా తెలుపనమయినది.

బొడ్డుచెర్ల వెంకటహనుమంతరావు, బి. ఏ., వాదుల తరపు వకీలు.

ఏటూరు అడిషనల్ సబ్ కోర్టులో
O. S. నెం 34/1945.

వాది: శ్రీ రాజా వెంకటనరసింహ అప్పారావు బహద్దూరు జమీందారుగారు.

ప్రతివాదులు: శ్రీ రాజా వెంకట్రామ అప్పారావు బహద్దూరు జమీందారుగారు వగైరాలు. 14 కొచ్చర్ల పాటి శ్రీరాజుగారు మండలపత్రు.

వాది మీరు వగైరాలపైని దావా దాఖలుచేసినందున మీకు ఆక్షేపణలున్నయెడల స్వయముగా గాని వకీలు ద్వారా గాని 6-11-1946 తేదిని పగలు 10 గంటలకు కోర్టులో హాజరై కోర్టు వారితో మనవిచేసికోవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించడ మౌనని మీరు తెలిసికోవలసినది.

వారణాసి పద్మనాభం,
వాది తరపు వకీలు.

టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

(గ్రెయిన్ షాపు డిపార్టుమెంటు)

దిగువస్థలములలో 1-12-1946 తేదినుండి సరుకులు బండిలో తీసికొనిపోవుటకు గాని, సరుకుల పనులు నిర్వహించుటకుగాని సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

(i) రాయపురము, బళ్లారి, ఆల్మడి (ఆవడి) వద్ద గ్రెయిన్ స్టాపు డిపోలు.

(ii) ఆర్కోణము, రేణిగుంట, కాట్పాడి, తిరువళ్లూరు, పాకాల, భీమవరము, దోనకొండ, గుడివాడ, నంద్యాల, సామర్లకోట, బారింగుపేట, బెంగుళూరు కంటోన్మెంటు, ధర్మవరము, రాజమహేంద్రవరము, గుంటూరు, విల్లివాకము, గూడూరు, గుత్తి, బిట్రగుంట, తండియార్పేటలలోని గ్రెయిన్ షాపులు.

ప్రతి స్థలమునకు బండి పనికిగాని (Carting) లేక సరుకుల నిర్వహణకు గాని (Handling work) నిర్ణీతమైన ఫారములలో టెండర్లు విడివిడిగా దాఖలు చేయబడవలెను. టెండరుఫారము వెల ఒకరూపాయి ఈ పైకము మద్రాసు పార్కు టౌనులోని ఈస్టర్న్ రైల్వే పే-మాస్టర్ అండ్ క్యాషియర్ గారికి చెల్లించవలెను.

టెండరు చేయగోరువారు, వారు యేయే ప్రదేశములలో బండి పనిగాని, సరుకులు నిర్వహణము గాని చేయదలంచిరో స్పష్టముగా తెలియచేయుచు, ఈక్రింది సంతకము దాతకు దరఖాస్తు చేసి టెండరు ఫారము, టెండరు షరతులు, నియమములు బడయవచ్చును. టెండరు ఫారమునకు రైల్వే పే-మాస్టర్ అండు కాషియర్ గారిద్వారా పైకము చెల్లించి వారిచే పొందబడిన రసీదును గూడ, టెండరు దరఖాస్తు ఫారముతో జతచేసి పంపవలెను. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు దాని వెల వాపసుచేయబడదు.

పూర్తిచేసిన టెండరు తీసుకొనుటకు కడపటి తేదీ 18-11-1946-వ తేదీ మధ్యాహ్నము 3-30 గంటలు.

Madras 30-10-46 | Dy. GENERAL MANAGER (Grain Shops)

అమ్మకము

మదరాసులోని D. A. D., L/H, వారి ఇన్‌స్ట్రక్షన్ సెంటర్, గవర్నమెంటు పేలుడుదారులైన మెసర్సు వారి అందు లో వారిచే నెల్లూరు సి. ఏ. యం. హైస్కూలు ఆవరణలో పైన కట్టడము సూపర్‌స్ట్రక్చరు 1946-వ సంవత్సరం నవంబరు రెండవ తేదీ వుదయము 11 గంటలకు అమ్మబడును.

వాపాలక్సు ల్యాంపులు.

నమ్మకమైన నిర్మాణ సౌష్ఠవము గలవి. బ్రిటిషురకము. చక్కని కాంతితో వెలిగే లాంతరు. గాలిలోను, తుపానులోను, వెలిగి, నీటికి తడిసినా ఆరిపోక, యింటా, బైట ఉపయోగపడును.

RADHA KANTO DOSS & SONS LTD., 211, Old China Bazar Street, Calcutta.

దక్షిణ దేశమంతటా ఒకేవిధ సమస్యలు

తిరువాన్కూరు సంచారానంతరం గవర్నర్ అభిప్రాయం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

వాలంకోట, అక్టోబరు 28: "దక్షిణ భారతంలో సంస్థానాలనీ, బ్రిటిష్ పరిపాలిత ప్రాంతాలనీ స్వాతంత్ర్యం ఉండి, వేరువిధములగు ప్రభుత్వాలున్నప్పటికీ మన సమస్యలు ఒకేవిధమయినవని తిరువాన్కూరు చూసినమీదట నాకు తోచుచున్నది. మనమంతా కలసి ఆలోచించి స్నేహభావంతో ఈ సమస్యలను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించడం అవుసరమని పిస్తున్నది" అని గవర్నర్ సర్ ఆర్చిబాల్డు నైగారు నేడు, తిరువాన్కూరు సంస్థానంలో ఐదురోజుల మకాం ముగించి జిల్లాల సంచారానికి బయలుదేరి స్పెషలు రైలులో నాతో మాట్లాడుతూ అన్నారు.

"మహారాజు మొదలు దిగువ ఉద్యోగి వరకూ అందరూ చూపిన ఆదర గౌరవములు నాకు ఎంతో సంతోషం కలిగించాయి నేనుకూడా సైనికుణ్ణి కావడం వల్ల కనిపించిన సంస్థాన సేవాయిను విమర్శదృష్టితో పరికించాను. వాళ్లు వాళ్లు సమర్థులుగా కనిపించారు."

"ఈ సంస్థానానికీ మనకున్న ఆహార సమస్యలే ఉన్నాయి. కనుక వీటిని పరిష్కరించుటకు వారు చేస్తున్న యత్నాలను శ్రద్ధగా గమనించాను. కర్రపెండలం ఎక్స్‌పెరిమెంటల్ ఫారంలో వారు రకాన్ని పటనూ, వృద్ధిచేయడానికి కృషిచేస్తున్నారు. ఆకృషి కొంతవరకూ ఫలించింది. నారు ఆశించినట్లు కృషి పూర్తిగా ఫలిస్తే ఆ సంస్థానంలో ఆహార సమస్య చాలవరకు తీరగలదు' అని గవర్నరుగా రన్నారు.

రెండుప్రభుత్వాలూ కలిసి ఆహారసమస్యను పరిష్కరించే యత్నముల గురించి తెలుపుతూ, మద్రాస్ ప్రభుత్వం ఈ మధ్య తిరువాన్కూరు ఫెర్టిలైజర్సు అండ్ కెమికల్స్ కంపెనీలో కొంత పెట్టుబడిపెట్టుట ప్రోత్సాహకరంగా ఉన్నదని గవర్నరుగారన్నారు. 'నైవర్గికానుబంధములమట్టి మనమంతా ఒకటే; ఒకటిగా కలిపుండకపోతే నానా చిక్కాపులుపడిపోతాము' అని కూడా గవర్నరుగా రన్నారు.

గృహపరిశ్రమలు

శ్రీ చిత్రప్రదర్శనములో గృహపరిశ్రమలు తమను చాలా ఆకర్షించినవనీ, వాటినిబట్టి తిరువాన్కూరు చాలా అభివృద్ధిచెందిన సంస్థానమని తెలుస్తుందనీ గవర్నర్‌గారన్నారు.

మహారాజావారి జన్మదినం ఊరేగింపు నిరాడంబరంగా ఉండడంవల్లనే చాలా గంభీరంగా, గౌరవప్రతంగా ఉన్నదనీ, అనేక శతాబ్దములనుంచీ ఇదేమాదిరిగా మార్పులేకుండా జరుగుతున్నదనీ, హిందూమత స్వభావమును ఈ ఉత్సవము ప్రస్ఫుటం చేస్తున్నదనీ, ఈ యాత్ర తమకెంతో ఆనందం కల్గించిందనీ గవర్నరు నైగారన్నారు.

కన్యాకుమారి అగ్రం

పద్మనాభహర్మ్యం సందర్శనం

24, 25 తేదీలలో గవర్నరు దంపతులు సపరివారంగా, బంగాళాఖాతం, అరేబియన్ సముద్రం, హిందూమహా సముద్రం ఏకమయ్యే, సూర్యోదయాస్తమయాలు రెండూ సముద్రంలోనే జరుగుతూ శోభాయమానంగా కనిపించే కన్యాకుమారి అగ్రం దర్శించారు. కన్యాకుమారి అగ్రం తిరువేంద్రానికి 54 మైళ్ళ దూరంలో ఉన్నది. కన్యాకుమారి అగ్రానికిపోతూ దారిలో శ్రీ పద్మనాభహర్మ్యాన్ని దర్శించారు. 400 ఏండ్లక్రింత మార్తాండ మహారాజావారు అక్కడనుగోడలపైచిత్రింపించిన దేవతా చిత్రములను ముగ్ధమనస్కులై చూస్తూ గంటన్నరసేపు గడిపారు. తిరువాన్కూరు అభివృద్ధికి కారకుడని పేర్కొనదగిన మార్తాండవర్మ రాజావారికి 18-వ శతాబ్దులో శ్రీ పద్మనాభపురమే రాజధానిగా ఉండేది. అక్కడి రాజమందిరం 100 ఏండ్లక్రితం కట్టారట. గోడలపైని చిత్రాలు 400 ఏండ్ల క్రితం ఓషధులనుండి తయారయిన రంగులతో వేశారట. ఆ చిత్రాలు ఈనాటికి కళకు తరగకుండా ఉన్నాయి ఇంకొక హాలులో తిరువాన్కూరు రాజ్యచరిత్ర తెలిపే తైలవర్ణ చిత్రాలూ, తంజావూరు త్రిపర్ణ చిత్రాలూ ఉన్నాయి. విశేషం ఏమిటంటే ఆనాడు కూడ మేక రెండో అంతస్థులో నేటి సర్క్ లెట్రిస్ పనులే మళ్లుగుదొడ్లు కట్టించారు.

వేరుశెనగనూనె ఎగుమతి

చెన్నపురి, నవంబరు 1: వేరుశెనగ నూనె ఎగుమతి లైసెన్సులు పొందిన కొట్ల భాగస్థుల 'కొంగ బజారు' దురాశచేత, స్థానిక పప్పుయిలేక ప్రజలపడే బాధలను గురించీ, ప్రత్యేకంగా ఏలూరు పరిస్థితిని గుర్తించి ఏలూరు కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ చుండి జగన్నాథంగారు ఆహార మంత్రి శ్రీ రాఘవరావుగారికి నిన్న ఒక మెమోరాండం అందజేశారు.

మంగలంహరిజనవాడలో దొంగసారాయి దర్యాప్తు

పోలీసులమీద తిరుగుబాటు

(స్వకీయ విలేఖరి)

తిరుత్తని, అక్టోబరు 29: ఇక్కడికి పదిమైళ్లదూరములోనున్న మంగలం గ్రామమునకు చెందిన హరిజనవాడలోనివారు, బట్టీ పట్టి దొంగతనముగా సారాయిమును తయారుచేసి, విక్రయించుచున్నారని తెలిసి కనకమ్మపత్రం పోలీసు సబ్‌ఇన్స్పెక్టరు ఆర్గురు పోలీసు జవానులతోనూ, మరికొందరితరుల సాహాయ్యముతోనూ మొన్నటిదినము మంగలం హరిజనవాడలోనికి వెళ్లి దొంగసారాయిమును గూర్చి దర్యాప్తుచేస్తూ సమీపములోని కందిచేనిలో సారాయిబట్టీ పట్టి దింపుచున్నారని తెలిసి అచటికివెళ్లి ఒకరిద్దరు హరిజనులను పట్టుకొన్నారు. ఆ వెంటనే ఆ హరిజన గూడెములోని వారు స్త్రీ పురుషసహితముగా సుమారు మూడు వందమంది దొమ్మిగానేరి పోలీసువారిమీద తిరుగుబాటు చేసి, సబ్‌ఇన్స్పెక్టరును, పోలీసు జవానులను, వారికి సహాయముగావచ్చిన మరికొందరిని బలముగా కొట్టి బాధించి, పట్టుబడినవారిని విడుదల చేసికొనిపోయిరి. ఈ సందర్భములో పోలీసువారు ఆత్మసంరక్షణార్థము తుపాకులను గూడ గాలిలో ప్రేల్చగలసివచ్చినది. పరిసరప్రాంతీయుల సాహాయ్యముతో పోలీసువారానాటి దొమ్మిగుండి తప్పించుకు బయటబడిరని తెలియవచున్నది.

మరునాడే వర్తమానము తెలిసి తిరుత్తని పోలీసు సర్కిలు ఇన్‌స్పెక్టరు ఇ. వెంకటపతిరావునాయుడు మున్నగు వారు ప్రత్యేక పోలీసు బందోబస్తుతో వెళ్లి దోషులను హరిజనులను పదునేడుమందిని అరెస్టుచేసి పుత్తూరు సబ్ జైలులో రిమాండులో వుంచారు. కేసులను గూర్చి యికను అమాంతీ దీయుచున్నారు. హరిజనగూడెములోని వారందరు స్త్రీ పురుష సహితముగా యిండ్లు వాకిళ్లు విడిచిపెట్టి పరారీ అయిపోయినట్లు చెప్పుచున్నారు. ఈ సందర్భమున, చంద్రగిరి డెప్యూటీ కలెక్టరు, తిరుపతి పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు, రిజర్వు పోలీసులు గూడా మంగలం హరిజనవాడకు వెళ్లి విచారణచేసి వచ్చారు.

ది నేషనల్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లికేషన్సు లిమిటెడ్, బొంబాయి

పైకంపెనీవారిట్లు వ్రాయుచున్నారు: నేషనల్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లికేషన్సు లిమిటెడ్ షేర్లు జారీచేసిన మొత్తమునకు మించి చందాలు వచ్చినవని చేసిన ప్రకటనయందు (ఆంధ్రపత్రిక 24-10-1946) షేర్లు చందాకు తెరచిన తేది 18-10-1946 అని పొరబాటుగా తెల్పబడినది. ఈ తేదీ 1-10-46 అని చదువుకొనవలెను.

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 1:

వేరుసెనగ: (531 పౌ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషీన్ (సేల్స్ టాక్సుతోపాటు) పప్పు మదరాసు ఆఫీసు వెల, 91-0-0 92 0-0. బజారువెల 91-0-0 వేరుసెనగ మార్కెట్ డౌన్.

వేరుసెనగనూనె: ఇంగ్లీషుకాండి (500 పౌనుగలది.) 1-కి చెక్కురకం స్టాపులేదు ఎక్సు పెల్లర్ (సేల్స్‌టాక్సుతో పాటు) మదరాసు, "ఆఫీసు" "బజారు" 245-0-0 దొరకలేదు.

టెంకాయనూనె 88 పౌనుగల డబ్బా 89-0-9 ఆనుదం మిల్ డిలివరి ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 275-0-0 చక్కెర: ఉయ్యూరు "హాస్పెటా" 65-6-5, ప్యారీ 69-12-9 హట్సా 68-9-11.

బంగారు- వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు పరవరు 1 కి ఎడ్వర్డుబొమ్మ వెల 68-0-0 పెట్లాబంగారు తులం 99-6-0 మూసబంగారు 98-4-0 సీసు వెండి తులము 100 కి (రెడి) 162-0-0 తులం వెండి 1 కి 1-11-6.

నూలుధరలు

మధురమిల్సు.—20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 12-1-0 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0, 60 నెం. బూడిదరంగు (5 పౌ) మొదటిరకం 18-4-0. డిటో 17-8-0. 80 నెం, బూడిదరంగు (5 పౌ) 24-4-0. కోయంబుత్తూరుమిల్సు.— 40 నెం కాము ధేను (10 పౌ) 17-14-0.40 నెం. ఇతరరకాలు (10 పౌ) 17-14-0. 60 నెం. కొత్తారి (5 పౌ) స్టాపులేదు 60 నెం. అలగప్ప కొచ్చిన్ (5 పౌ) 18-4-0. 60 నెం. (5 పౌ) పయోనీరు 18-4-0 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 24-4-0. సైల్వేలెట్సు యితరఖర్చులు ప్రత్యేకం.

శ్రీ రేణుకా వారి దివ్యకళాసృష్టి

"త్యాగయ్య"

ఆంధ్రదేశంలోని 1-11-46 ద్వితీయవారపు ముఖ్యకేంద్రాలలో తేదీనుండి దిగ్విజయయాత్ర

లింగమూర్తి - నాగయ్య

రాయప్రోలు, దొరసామి, రాఘవన్, న్యాపతి, ప్రయాగ

హేమలత - జయమ్మ

సరితాదేవి, జయవంతి, కుమారి, సుందరలక్ష్మి

బేబి టంగుటూరి శ్యామల

ఇంకా పాలుగారు పసిపాపలూ అద్భుతంగా నటించారు

వేనకువేలు ఆడ - మొగ.పిల్ల - జెల్ల తండోపతండాలుగా చూచి, ఆనందించి తన్మయులౌతున్నారు

ఆ దివ్యమహోత్సవంలో మీరూ పాల్గొనరూ?

దర్శకుడు: నాగయ్య. కవి: సముద్రాల.

ఆంధ్ర దత్తమండలాలకు డిస్ట్రిబ్యూషన్: పూర్ణపిక్చర్సు, బెజవాడ.

ఆంధ్రవస్త్రవ్యాపారస్థులకు మా విజ్ఞప్తి

ఈరోడ్ స్వదేశీవస్త్రాలు, తిరుపూర్ శుద్ధ ఖద్దరు వస్త్రాలు, సేలం జరీ అంచు పంచెలు, దుప్పటాలు, ప్రశస్తమైన పోయంబుత్తూరు చీరలు, మధుర తువాళ్లు, జరీ ఉత్తరీయాలు, రాజపాళయం వర్టింగులు మొదలైన అనేకరకాల వస్త్రాలు కంట్రోల్ ధరలకు అమ్మబడును. వైటిడూరి ఆర్డర్ల విషయంలో ప్రత్యేకశ్రద్ధ వహించి, చిల్లర వ్యాపారస్థులకు పంపబడును.

ఎన్. కరుప్పణముదలియార్
53, గిడ్డంగి వీధి - - జి. టి. మదరాసు.

సైబాల్ CIBOL

కురుపులు, దద్దుర్లు, గజ్జి, మొటిమలు వగైరాలకు శ్రేష్ఠమైన మందు.

డబ్బీఖరీదు 6 అణాలు. అందరు కెమిస్టులవద్దను, జనరల్ మర్చంటు స్టోరులలోను దొరకును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

తయారుచేయువారు:

ఏజంట్లు: రాజా డ్రగ్ స్టోర్సు, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు. 3.
శీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.
గిరిజా మెడికల్ స్టోర్సు, బెంగుళూరు సిటి.
ఎం. సి. ఏ. హ్యూజ అండ్ కో. 20 దాంస్టిల్. కొలంబో.

THE SOUTH INDIAN Mfg. CO., MADURA.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు:
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు"
నార్టన్‌టీచిరోడ్, మదరాసు
బ్రాంచీలు ఆఫీసులు:

యెస్‌ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, యెగ్మూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరకువాకం. కొలాబాలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్ ఆఫీసులు కంపు. జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	69,96,600
వెల్లించినమూలధనము	..	50,79,613
రిజర్వుఫండు	..	56,87,200
డిపాజిట్లు		17 కోట్లుపైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును

వివరములకు బ్యాంకు యే ఆఫీసువైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎస్. గోపాల అయ్యర్.
కార్యదర్శి

N B 101.

చక్కెర సెంట్రిఫ్యూగల్ యంత్రములు



చేతితో పనిచేయు గేర్ బాక్సు పైపు, మరియు పవరుతో నడిపించబడే సుగర్ సెంట్రిఫ్యూగల్ యంత్రములు, కేన్ క్రషర్లు మిందలపు చక్కెరతయారీకు యంత్రసామగ్రి

BERY BROTHERS (Engineers), 15, Clive St, Calcutta కు వ్రాయుడు.

'ఆస్ప్రో'
ఖర్చుతనే పుష్కలము!



జ్ఞానతనంగా తయారుచేసిన పోలీసరకు కొనవద్దు 'ఆస్ప్రో' అనే పదము ప్రతి బిళ్ళ మీదా చూచి కొనవలెను. 'ఆస్ప్రో' నొప్పిని, జ్వరమును 10 నిమిషాల్లోనిలిపివేయును. అది హృదయము అన్నకోశములను హానినికలిగించదు.

'ఆస్ప్రో'
కంట్రోల్ వెలలు:
1 అణా 3 బిళ్ళల ఒక ప్యాకెట్టు
10 అణాలు 30 బిళ్ళల ఒక ప్యాకెట్టు

డిస్ట్రిబ్యూటర్సు:- జే. ఎస్. మారినాండ్ అండ్ సోన్సు (ఇండియా) లిమిటెడ్, 9/10 సెకండ్‌లైను వీధి, మదరాసు ఫోన్ 1370 ఫోన్ 4460.

'ఆస్ప్రో'
అనివార్యమైన అమ్మకము

యుద్ధం పూర్వపు ధరలకే

రాక్లు అమర్చిన లీవర్ గడియారములు

అధునికమైన డిజైనులు. సొబగు మిరమిరుగా వున్నవి. ఒక తాళాదారుకు రెండుకంపెనీలు యెక్కువ గడియారాలు నడ్డలు వేయబడవు. పైకము నరిగా చూపును. ప్రతి గడియారమునకు 3 సం॥రముల గ్యారంటీ.



నెం. 151

డ్రైట్ క్రోమియం కేసు	....	రు. 35
రోల్డు గోల్డు (10 సం॥ గ్యారంటీ)		రు. 50
రోల్డుగోల్డు (15 రాళ్లు)	....	రు. 75

నెం. 152

డ్రైట్ క్రోమియం కేసు	....	రు. 36
పేలురకము	....	రు. 40
రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటీ)		రు. 52

నెం. 153

డ్రైట్ క్రోమియం కేసు	....	రు. 33
పేలురకము	....	రు. 35
రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటీ)		రు. 48
రోల్డుగోల్డు (15 రాళ్లు)	....	రు. 72

నెం. 154

డ్రైట్ క్రోమియం కేసు	....	రు. 35
పేలురకము	....	రు. 38
రోల్డుగోల్డు (10 సం॥ గ్యారంటీ)		రు. 43
రోల్డుగోల్డు (15 రాళ్లు)	....	రు. 78

ప్యాకింగు, పోస్టేజి 10 అణాలు అవసరము. ఏ రెండు గడియారాలైనా తనిఖీకము. మిందటి యేడాదో వుండి పంపు అర్డర్లకు పూర్తిసొమ్ము ముందుగా పంపవలెను. అవతలి వీపులు అడుగు పంపకము. పైడే రకములో పైన ప్రీం పైజాంబు 12½% అవసరము.

PIONEER WATCH CO., (A.P.) Post Box, No. 11428 Calcutta.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St., G. T., Madras.